నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 20, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు





# హర హర మహాదేవ శంభో శంకర...

- పంచాక్షరీ నామంతో మార్మోగుతున్న చెర్వుగట్టు
- భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న క్షేత్రం
- శాస్త్రోక్తంగా స్వామి వారి అగ్నిగుండాలు

వివరాలు 16 పేజీలో...



- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- పొరపాట్లు జరగకుండా చూడాలని సర్కారు ఆదేశం
- ఈ నెల 28 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం



## పకడ్బందీ పరీక్షల నిర్వహణపై
# ఫోకస్

2 లో..



ప్రభాతవార్త, సూర్యాపేట : ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ఇంటర్‌మీడియట్ బోర్డ్ అధికారులు, ప్రభుత్వం దృష్టి సారించింది. గత విద్యాసంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల సమయంలో ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడంతో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టడంతో పాటు విద్యార్థులు నష్టపోయారు. దీంతో ముందస్తుగానే ప్రభుత్వం ఇంటర్‌మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నెల 28 నుండి ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభించనున్నారు. ఈ రెండు పరీక్షలు కీలకం కావడంతో ఇప్పటి నుండే ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా విద్యార్థులు నష్టపోకుండా వారిలో భయంలో తొలిగేలా సజావుగా పరీక్షలు నిర్వహించేలా చూడాలని అధికారులు ఆదేశించారు.



## గంజాయి అక్రమ రవాణాపై
# ఉక్కుపాదం

### ఎస్‌పి రాహుల్‌హెగ్డే

గరిడేపల్లి, ప్రభాతవార్త : జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాహుల్‌హెగ్డే తెలిపారు. గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతు జిల్లాకు ఆంధ్ర సరిహద్దు ఉండటంతో గంజాయి అక్రమ రవాణా జరిగే అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. దీంతో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టి గంజాయి అక్రమ రవాణా నివారించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిఘా పెరగటం, కేసులు నమోదు చేస్తుండటంతో కొంతమేరకు ఇటీవల గంజాయి చాయలు తగ్గినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యలను గుర్తించి ట్రాఫిక్ నియంత్రణకోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలపారు.

2లో..

## ఫణిగిరి గట్టు దేవాలయ
# అభివృద్ధికి కృషి చేస్తా

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

16లో...

## మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి :

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: నల్లగొండ మండలంలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదిన ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగం

16లో...



## ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి

- ఎపిక్ కార్డులు పంపిణీ చేయండి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్

9లో...

# పకడ్బందీ పరీక్షల నిర్వహణపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే మూడు దశల్లో ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి అయ్యాయి. ఈ నెల 16న ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల ప్రయోగ పరీక్ష పూర్తి అయ్యింది. సోమవారం ఎన్విరాల్‌మెంటల్ విద్య పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 28 నుండి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటికే అధికారులు ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు, పేపర్ కస్టోడియన్స్, స్క్వాడ్స్ బృందాల సమావేశాలు నిర్వహించి పరీక్షల నిర్వహణను సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు సమయాన్ని మొదలుకొని వాటిని పరీక్ష, వాటిని చేరవేయడం, సమాధాన పత్రాలను మూల్యాంకన కేంద్రాలకు తరలించేంత వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. గతంలో ఆరోపణలను ఎదుర్కొన్న అధికారులకు మాత్రం విధుల్లోకి తీసుకోవద్దని ఆదేశించారు. గతంలో పొరపాట్లకు కారణమైన వారిని పక్కన పెట్టేందుకు నిర్ణయించారు. 2019లో ఇంటర్‌బోర్డు వ్యవహారం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడంతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అప్పుడున్న ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నుండి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విమర్శలను ఎదుర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. గత పరిస్థితులను సమీక్షించిన ప్రభుత్వం, అధికారులు ఈ ఏడాది ఇంటర్‌మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది. ప్రైవేటు కళాశాలలపై కూడా ప్రత్యేక దృష్టి సారించింది. హాల్ టిక్కెట్ల జారీ మొదలుకొని ఫలితాలు ప్రకటించేంత వరకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా విద్యార్థులపై ఒత్తిడి పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం నుండి ఇంటర్‌మీడియట్ హాల్ టిక్కెట్ల జారీ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో అధికారులు, హాల్‌టిక్కెట్లను పొందుపరిచారు. ఇదిలా ఉండగా ప్రైవేటు కళాశాలల యాజమాన్యం హాల్‌టిక్కెట్లను విద్యార్థులకు ఇచ్చే సమయంలో ఇబ్బందులకు గురి చేస్తుంటారు. ఈ క్రమంలో సదరు సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముందుగానే హాల్ టిక్కెట్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారు. ఇంటర్ పరీక్షలు అయిపోగానే 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌లు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పరీక్షల నిర్వహణపై దృష్టి సారించారు. ఇంటర్‌మీడియట్ ప్రీఫైనల్ పరీక్షలు కూడా పూర్తి అయ్యాయి. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో రెగ్యులర్ విద్యార్థులతో పాటు వృత్తిరీత్యా కోర్సుల విద్యార్థులు కూడా పరీక్షలు రాయనున్నారు. ఎక్కడ కూడా పేపర్‌లు లీక్ కాకుండా, అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలని సర్కారు ఆదేశించడంతో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విద్యాసంవత్సరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి అయ్యింది. సిలబస్‌లు కూడా సకాలంలో పూర్తి గావించారు. అన్ని రకాల పరీక్షలను కళాశాలల్లో నిర్వహించారు. ఈ నేపథ్యంలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉపాధ్యాయులు భావిస్తున్నారు.

## పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి

### జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలు

జిల్లాలో ఇంటర్‌మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్.వెంకటరావు జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతులను కల్పించాలని అన్నారు. జిల్లాలోని 77 జూనియర్ కళాశాలల్లో 16,602 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఈమేరకు 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాలను 9 జోన్‌లనుగా విభజిస్తూ ఇద్దరు ఫ్లాయింగ్ స్క్వాడ్స్, మూడు టీం సిట్టింగ్ స్క్వాడ్‌లు, 850 మంది ఇన్విజిలేటర్‌లను నియమించినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని అన్నారు. కేంద్రాలలో విద్యుత్, సాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యసౌకర్యం, బస్సు సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లను అనుమతించవద్దని ఆదేశించారు. నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, సీఈవో అప్పారావు, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, ఇంటర్‌మీడియట్ డీఈసీ సభ్యులు లక్ష్మయ్య, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం - ఎస్‌పి రాహుల్‌హెగ్డే



మొదటి పేజీ తరువాయి

మండల కేంద్రాల్లో, చిన్న గ్రామాల నుంచి ఇటివల హైవేలు పెరిగాయని, దీంతో అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. కొత్తగా హైవేలు నిర్మించిన ప్రాంతాల్లోని మండల కేంద్రాలు, గ్రామాలలో ప్రమాదాలు జరిగే అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైవేల పక్కన ఉన్న ప్లాట్‌ఫాంలపై ఎలాంటి నిర్మాణాలు లేకుండ ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలన్నారు. ఆర్‌టిసి బస్టాండ్‌లు ఉండి అక్కడ బస్సులు నిలిపే అవకాశం ఉన్న వాటిని గుర్తించి బస్సులను అక్కడ నిలిపేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌టిసి అధికారులను కోరనున్నట్లు తెలిపారు.ప్రయాణికులకు నిలిచేందుకు ఇబ్బందులు లేనివద్ద బస్సులు ఆపేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌టిసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇటివల అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని నిరోధించేందుకు రాత్రిపూట పెట్రోలింగ్ పెంచనున్నట్లు తెలిపారు. రాత్రిపూట గస్తీ తిరిగే మోటారు సైకిల్‌కు సైరన్లు ఉండేవిధంగా చూస్తామని తెలిపారు. గ్రామాల్లో అపరచిత వ్యక్తులు, కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ప్రజలు అందించాలని కోరారు. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. సిసి కెమెరాలు లేనిచోట, పనిచేయని చోట కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు స్థానిక పోలీసు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. పోలీసులు పటిష్టంగా పనిచేయాలంటే ప్రజల సహకారం ఉండాలని ప్రతి విషయంలో ప్రజల సహకారంతో ముందుకెళ్తామని, లాఅండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి,నేరేడుచర్ల ఎస్‌ఐ లు ఈట సైదలు, రవీందర్‌నాయక్,ఏఎస్‌ఐ రాముల్‌నాయక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం : ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని మల్లారెడ్డిపల్లి, చింతపల్లి, తీదేడు, నెల్వలపల్లి,ఉప్పరపల్లి,గడియ గౌరారం,వర్కాల, కిష్టరాయినిపల్లి, ధైర్యపురితండా,కుర్మేడు,ప్రశాంతపురితండా, చాకలి శేరిపల్లి, మదనాపురం పోలెపల్లి,గోడుకొండ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఖచ్చితండా అమలు చేస్తుందని అన్నారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సాగు,తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల



నాగభూషణం, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి,దోతిరెడ్డి , ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, ఎరుకల వెంకటయ్యగౌడ్, కాయితి జితేందర్‌రెడ్డి, రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్,ఉప్పు శ్రీశైలం, కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్,అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యక్రర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**పెన్‌పహాడ్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:** బ్యాంకు యాజమాన్యం అందించే ఖాతాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి నకిరేకంటి రవి ,చీదెళ్ల ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ నవీన్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్‌బిఐ వినియోగదారుల కేంద్రం(సిఎస్‌సి)ఆపరేటర్ పేరూరి వెంకటేష్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు చీదెళ్ల ఎస్‌బిఐ బ్రాంచ్‌కు సంబందించిన జిరో ఖాతాలను ప్రారంభించి సేకరించి మాట్లాడారు.ఈ ఖాతాలు విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదలైనప్పుడు, అదేవిదంగా పాఠశాలకు మూడు కిలోమీటర్ల దూరం కంటే ఎక్కువగా ఉన్న గ్రామాలనుండి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం అందించే రవాణా ఖర్చులు 6వేల రూపాయలు కూడా ఈ ఖాతాలో పడే అవకాశం ఉందన్నారు.విద్యార్థులకు ఈ బ్యాంకు ఖాతాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఖాతాలలో అమౌంట్ పడినపుడు బ్యాంకు దాకా వెళ్లకుండా సిఎస్సీ కేంద్రం ద్వారా తీసుకోవచ్చని తెలిపారు.ఈ ఖాతాలకు ఎటిఎం సౌకర్యం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు జమాల్ షరీఫ్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంజియుకు 20 కోట్ల గ్రాంట్

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ రాష్ట్ర విశ్వవిద్యాలయ అభివృద్ధి కొరకు రూపొందించిన ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షమ అభియాన్ పథకం క్రింద దేశవ్యాప్తంగా రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు 12926 కోట్లను విడుదల చేస్తున్నట్లు ఆ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.ఈ పథకం కింద మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంకు 20 కోట్లు గ్రాంట్ మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నిధుల ద్వారా బాలికల హాస్టల్స్ నిర్మాణం, అధునాతన లేబరేటరీలు, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి కొరకు వినియోగించనున్నట్లు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి తెలిపారు.విశ్వవిద్యాలయం పంపిన అభివృద్ధి ప్రణాళికలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల వారికి కృత్ఞతలు తెలిపారు.ఈ పథకాన్ని భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేడు ఆన్లైన్ ద్వారా ప్రారంభించనున్నారు.పథకం యొక్క ఉద్దేశ్యాలను విశ్వవిద్యాలయ అధికారులకు సూచించనున్నారు.

# పేదలకు నాణ్యమైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే కుంభం

**బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజా ఆధరణ చూరగొనాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆజాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస పిల్లల ఆస్పత్రిని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనాపేక్ష కాకుండా మానవీయ కోణంలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి యాజమాన్యం తాడూరి సులోచన చంద్రయ్య, తాడూరి నరోత్తం(శేఖర్), వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రఖులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## - ఎంపిపి పెండెం సుజాత

*గరిడేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

గ్రామాల్లో కనీస వసతుల రూపకల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని అప్పన్నపేట గ్రామంలో సోమవారం ఎన్ఆర్‌జిఎస్ నిధులు 5లక్షలతో నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన కనీస వసతులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజావసరమైన సమస్యలుంటె తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజి సర్పంచ ఎడవెల్లి చంద్రా రెడ్డి, ఎంపిటిసి కడప ఇసాక్,నందిపాటి కవిత, జానయ్య, బిక్షం, జానయ్య, బత్తిని అంజయ్య, బాలసైదులు, చిలకారెడ్డి, నర్సిరెడ్డి, మదార్, వెంకటేశ్వర్లు, పోలిశెట్టి శ్రీనివాస్,శ్రీనివాసరెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

*బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో స్పార్క్ 2024 4వ వార్షిక క్రీడా పోటీలను ఎయిమ్స్ ఇడి ప్రొ॥డా॥వికాస్ బాటియా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొ॥రాహుల్ నారంగ్, మెడికల సూపరిండెంట్ ప్రొ॥అభిషేక్ అరోరా, డిప్యూటీ డైరెక్టర్(పరిపాలన) డా॥బిఎన్‌పి. షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, నర్సింగ్ అధికారులు, ఇతర సిబ్బందితో కలిసి వేడుకలను నిర్వహించారు. నాలుగు గృహాలు-కాకతీయులు, చాళుక్యులు, మౌర్యులు, లేదా చోళులు-ఇండోర్ మరియు ఔట్ డోర్‌లో విభిన్నమైన క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డా॥శ్యామసుందర్ అయ్యా, డా॥రేఖా ప్రియదర్శిని, డా॥గీత, సందీప్, శ్రావణి తదితరులున్నారు.

## ప్రాచీన శివాలయంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంలోని ప్రాచీన శివాలయంలో మహా శివరాత్రి 21వ బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను కమిటీ ప్రతినిధులు ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆవిష్కరించారు. వేడుకల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఆలయ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, గౌరవ అధ్యక్షులుఎ పాలకూర్ల గిరి, కేశవులు, జవహార్, వెంకటేశం, ఏపూరి సతీష్, ముద్దంగుల నర్సింహా, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, బాలక్రిష్ణ, జనార్ధన్ తదితరులున్నారు.

## కుల గణనకు అసెంబ్లీ ఆమోదం పట్ల హర్షం

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



బిసి కుల గణనకు అసెంబ్లీ ఆమోదం తెలుపడం పట్ల రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిసి లకుల గణన అంశాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేయడం కాంగ్రెస్ పార్టీ బిసిల పట్ల ఉన్న శ్రద్ధకు అద్దం పడుతుందన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలి

**: రాష్ట్రమున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ రాజు**

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



జుక్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సర్వేల్ గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి 91వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలను ఆయన జెడ్పీటిసి వీరమల్ల భానుమతి, ఎంపిపి గుత్తా ఉమాదేవిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు ఈసం యాదయ్య, నాయకులు మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, షేక్ షబ్బీర్, సుక్క స్వామి, బోయ నర్సింహా, చంద్రారెడ్డి, శంకరయ్య, ఆలయ చైర్మన్ ఎల్లంకి చంద్రయ్య, మానుపాటి సతీష్, రాజు, సాయి, లింగస్వామి, అజాస్, నందగిరి జగత్, చంద్రశేఖర్, ఈశ్వర్ తదితరులున్నారు.

## సోమనాధ క్షేత్ర యోగాలయ నూతన భవనం ప్రారంభం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

పట్టణంలోని పాటిమీది ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో సోమనాధ ఇంటర్నేషనల్ సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సోమనాధ క్షేత్ర యగాలయ నూతన భవనాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు సోమవారం ప్రారంభించారు. ఆలయంలో సోమనాధుడి విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో విగ్రహ దాత కృష్ణ ప్రసాద్ గుప్తా, స్థల దాత బ దుగు మాణిక్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్, మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్య తదితరులున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

*హాలియా, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*



ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి కార్యక్రమాన్ని హాలియా పట్టణంలో ఆరె క్ష త్రియ సంఘం, ఆర్ఎస్ఎస్ అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్య క్షత్రియ కుల సంఘం అధ్యక్షులు ముజ్జా శ్రీహరి, కాశే మస్తాన్‌రావు, ముజ్జా నారాయణ, ముజ్జా మురళీకృష్ణ, గాయకవాడ సీతారాంబాబు, చిందే లక్ష్మణ్‌రావు, చిందె గోవింద్, ముజ్జా మాల్యాద్రి, తరతే బ్రహ్మయ్య, డైందే వెంకటనారాయణ, చిందె వెంకటేశ్వర్లు, గాయకవాడ వెంకటరావు, ముజ్జా ప్రసాద్, ముజ్జా కొండల్‌రావు, గాయకవాడ దేవేందర్, కాశే హజరత్, ఆర్ఎస్ఎస్ వక్తలు మురళీ అయ్యగారు, కోటి, కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*మోత్కూర్,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*

ఎరుపంటే ఎవరికీరా భయం, అది నా తల్లి భరత మాత నుదుట సింధూరం అని శత్రువులకు సవాల్ విసిరిన మరాఠా యోధుడు, భారతీయుల హృదయ చక్రవర్తి, భారత మాత ముద్దు బిడ్డ, ధైర్యానికి, దేశభక్తి, దైవ భక్తి, ధీరత్వానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ బాటలో నేటి యువత పయనించాలని తెలుగు భాషా చైతన్య సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కోమటి మత్స్యగిరి అన్నారు. సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మోత్కూర్ శాఖ గ్రంధాలయంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఛత్రపతి శివాజి అభిమానులతో వచ్చే జయంతి నాటికి మోత్కూరులో ఛత్రపతి శివాజీ కాంస్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ అభిమానులు బోడ బాబురావు, కోమటి జనార్ధన్; అన్నందాసు మత్స్యగిరి, కోమటి అనిల్, చిలకమర్రి బాబు చారి, మారబోయిన నాగరాజు, జినుకల మత్స్యగిరి, గౌస్, శ్రీను, ఉమేష్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



భవిత కేంద్రంలో అందించే సేవలను ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సహిత విద్యా సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. భవిత కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించి పరిశీలించారు. ఫిజియోథెరపీ చేసే విధానాన్ని పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఇంక్లూజీవ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్లు మారుపాక భాస్కర్, బి.రామచంద్రు, ఫిజియోథెరపిస్టు గుండెబోయిన రమేష్ యాదవ్ తదితరులున్నారు.

## శివాలయంలో సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న శివాలయంలో సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలను సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాక్షి గణపతి విగ్రహ దాద కానుగు నర్సింహా-పార్వతి, సుర్వి నర్సింహా, శివ స్వాములు కుక్కల నర్సింహా, గురుస్వామి ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, బీమగోని శ్రీరాములు, వీరమల్ల దాసు, నర్సింహా, సురేందర్, సదానంద వెంకన్న, మధు, సాయి, గజేంద్ర, రాజు, సాయి, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్, శివ తదితరులున్నారు.

# పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం,ఫిబ్రవరి19,(ప్రభాతవార్త ::

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం సీఎస్‌సీ కేంద్ర నిర్వాహకులు జలగం శివకృష్ణ కోరారు. 18 రకాల కులవృత్తుల వారు ధరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. తాపీ, వడ్రంగి, కమ్మరి, కంసలి, మోచీ, కుమ్మరి, మేధరి, ఎరుకల, చాకలి, మంగలి తదితర కులవృత్తుల వారు ఈ పథకాన్ని అర్హులని అన్నారు. ఆధునిక పద్ధతుల్లో శిక్షణ 5 నుండి 7 రోజుల పాటు అందించనున్నట్లు శిక్షణ పొందిన వారికి రోజుకు రూ.500లు ఉపకార వేతనం అందిస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డు, ధృవీకరణపత్రం, రూ.15వేలు విలువ చేసే టూల్ కిట్ అందజేస్తారని అన్నారు. వృత్తిపని కొనసాగించేందుకు వడ్డీలేని రుణం ఇస్తారని అన్నారు. అభ్యర్థులు కనీస వయస్సు 18 నుండి 60 సంవత్సరాలలోపు ఉండాలని అన్నారు. గడిచిన ఐదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రుణ సహాయం పొందని వారే అర్హులని అన్నారు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే పథకం వర్తిస్తుందని అన్నారు. ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న వారిని ఈ పథకం వర్తించదని అన్నారు. సీఎస్సీ కేంద్రాల్లో ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, బయోమెట్రిక్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.




# ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవం

కోదాడ రూరల్,ఫిబ్రవరి19, (ప్రభాతవార్త:



పట్టణంలో హుజూర్నగర్ రోడ్డు ఫ్లైఓవర్ సమీపంలో గల అయ్యప్ప స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవాన్ని గుడి కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయాన్నే అభిషేకాలు, వివిధ రకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శబరిమలైలో జరిగే విధంగా స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా రామ్మూర్తి నగర్‌లో గల బావి వద్ద స్నానాలు చేయించి, ఆరట్టు ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విఘ్నేశ్వరునికి సుబ్రహ్మణ్యస్వామికి మాలిక పురత్తర అయ్యప్ప స్వామికి అష్టాదశ కలిశాభిషేకం వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో అన్నదాతలుగా కందిబండ మోహన్‌రావు, రావెళ్ల కృష్ణారావు, పెరుగు, పూలు దాతలుగా అమృత రెడ్డి, గడ్డం వెంకట సూర్య రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి చెల్లా రామ్మూర్తి, కొక్కు లక్ష్మీనారాయణ, దంతాల నాగయ్య, కోట రామ నర్సింహారావు, సురభి నరసయ్య, ఈదులవాపురం శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, ఒరుగంటి శ్రీనివాసరావు, గజ్జి సోమేశ్వరరావు, సట్టు నాగేశ్వరరావు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షికోత్సవానికి సహాయ సహకారాలు అందించిన భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహించుకోవాలి

పెద్దవూర, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త:



ప్రశాంత వాతావరణంలో గ్రామాల్లో జాతర నిర్వహించుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం తుంగతుర్తి గ్రామంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న సోమేశ్వర స్వామి జాతరలో భాగంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కబడ్డీ పోటీలను తిలకించి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో కులమతాలకు అతీతంగా రాజకీయాల కతీతంగా జాతరలు, పండుగలు ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి, శంకర్‌నాయక్, తుమ్మల చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, శిరసనగండ్ల లక్ష్మీనర్సింహారావు, సిరసనగండ్ల ప్రదీప్‌కుమార్, ఎంపీటీసీ జ్యోతికృష్ణ, కర్తయ్య, సుంకిరెడ్డి సంజీవరెడ్డి, గుంటుక సైదిరెడ్డి, ఇరుమాది నర్సిరెడ్డి, ఇరుమాది శ్రీనివాస్‌రెడ్డి, ఇరుమాది వెంకట్‌రెడ్డి, ఇరుమాది సత్యనారాయణరెడ్డి, దుగ్గాల శంకర్, పల్లెబోయిన సత్యనారాయణ, మల్లయ్య, వెంకన్న, సాంబయ్య, పున్నయ్య, గిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెంలో అంగరంగ వైభవంగా విగ్రహ, ధ్వజ స్థంభ ప్రతిష్ట మహోత్సవం

చింతలపాలెం ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త

మండలకేంద్రమైన చింతలపాలెంలో శ్రీఉమామహేశ్వరస్వామి, శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, మడియాల మామదేవయ్య స్వామివార్ల విగ్రహ, ధ్వజ స్థంభ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందుకుగాను దేవాలయ కమిటి గ్రామస్థుల ఆధ్వర్యంలో స్థానికులు, అర్చకులు, పురోహితులు, పూజారులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో జరిపారు. తెల్లవారుజామునునే మహిళలు తలస్నానాలు చేసి ఆలయం వద్దకు చేరుకున్నారు.దీంతో ఆలయం భక్తులు, మహిళలతో కిటకిటలాడింది. ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించిన అనంతరం అన్నదాన కార్య క్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, పరిసరప్రాంతాల ప్రజలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు. దీంతో గ్రామంలో పండుగ శోభ సంతరించుకుంది.

# ఉత్తమ ఫలితాలకై ఉపాధ్యాయులు కృషి చేయాలి

కోదాడ రూరల్,ఫిబ్రవరి19, (ప్రభాతవార్త:



విద్యార్థుల ఉత్తమ ఫలితాలపై ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం పేర్కొన్నారు. సోమవారం ఆకస్మిక తనిఖీల్లో భాగంగా జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ కోదాడ, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కోదాడలను సందర్శించారు. వారితో పాటు ఆర్‌జేడీ విజయలక్ష్మి, సూర్యాపేట డీఈవో కే.అశోక్, నల్గొండ డీఈవో బిక్షపతి, డీఎఈఓ, ఎస్ఓ శ్రావణ్ కుమార్, ఎంఈఓ సలీం, షరీఫ్ పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని పాఠశాల నిర్వహణ విధానాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు.

# ఘనంగా గంగమ్మ తల్లి జాతర

నిడమనూరు, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త:



నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామంలో గంగమ్మ తల్లి బోనాల జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవెల్లి రంగసాయిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీను, శివ మారయ్య, అంకతి వెంకటరమణ, చిన్న వీరయ్య, బైరెడ్డి వెంకట్‌రెడ్డి, నూకల వెంకట్‌రెడ్డి, పుల్లయ్య, వెంకన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నడిగూడెం,ఫిబ్రవరి19,(ప్రభాతవార్త ::



మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహరాజ్ 394వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన నడిగూడెంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలన్నారు. భారతదేశంపై మొగలులు ఆక్రమించిన రాజ్యాలపై దండయాత్ర చేసి మొరిల్లా యుద్ధ నైపుణ్యాలను ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత శివాజీకు దక్కుతుందని అన్నారు. స్త్రీలను గౌరవించే విధానం తెలియజేశారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు శివకృష్ణ, శివ, వినోద్, జ్ఞానదీప్‌రెడ్డి, నరసింహ, శివకృష్ణ, నూనె నాగన్న, ఉపేందర్, మండల బీజేపీ అధ్యక్షుడు గున్న సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం,ఫిబ్రవరి19,(ప్రభాతవార్త ::



మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సోమవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కోదాడ ఎమ్మెల్యే నలమద పద్మావతిరెడ్డి సహకారంతో నిధులు కేటాయించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లింగారెడ్డి, గురువారెడ్డి, వెంకటరామిరెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకన్న, లింగయ్య, నర్సయ్య, పిచ్చయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో నిరసన

నడిగూడెం,ఫిబ్రవరి19,(ప్రభాతవార్త ::



మండలంలోని వల్లాపురం గ్రామంలో 1వ వార్డులో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. మండలం బీజేపీ ఉపాధ్యక్షుడు పాపయ్య మాట్లాడుతూ .. ప్రజలకు సాగునీటి సమస్యను పరిష్కరించడంతో అధికారులు విఫలం అయ్యారని అన్నారు. ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్ళినప్పటికి ఫలితాలు లేకుండా పోయిందన్నారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గురువయ్య, స్థానికులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ టికెట్ గౌడ్‌లకు కేటాయించాలి

### -తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం

*మోత్కూరు,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మోత్కూర్ మండల గీత కార్మికులు, గౌడ ఉద్యోగులు మేధావులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం అధ్యక్షులు మొల్కపూరి శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గౌడులకే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, భువనగిరి పార్లమెంట్ వ్యాప్తంగా గీత కార్మికులతోటి, గౌడ మేధావులతో సమావేశం ఏర్పాటు చేస్తూ గౌడులను చైతన్య పరుస్తూ ప్రతి నియోజకవర్గంలో గౌడ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తామని తెలిపారు. భువనగిరి పార్లమెంట్‌లో అత్యధికంగా గౌడులు ఉన్నారు కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు గౌడ్‌లకు టికెట్లు కేటాయించాలని, లేని పక్షంలో ఎవరైతే



గౌడ కులస్తులకు ఎంపి టికెట్ ఇవ్వరో ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గూడ మధుసూదన్ గౌడ్, మోత్కూర్ మండల గౌడ కులస్థులు మోత్కూర్ సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య గౌడ్, రాచకొండ బాలరాజు గౌడ్, గణగాని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలను చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

*శాలిగౌరారం,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*

శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామంలో మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఇతర పార్టీ కార్యకర్తలు చించివెఎయ్యడం అవివేకమైన చర్య అని మండల బీజేపీ అధ్యక్షులు జమ్ము రమేష్ అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఫ్లెక్సీలను చింపి వేయడం పిరికిపందల లక్షణం అని, ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప ఫ్లెక్సీలను చింపడం సరికాదన్నారు. రేపటి ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపును ఎవ్వరు ఆపలేరన్నారు. ఈ సమావేశంలో మండల యూత్ అధ్యక్షులు తోట వినోద్ కుమార్, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కప్పల శ్రీనివాస్, నాయకులు భూపతి నాగరాజు, చలకాని నరేష్, భూపతి వేణు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి ఎంపీడీఓగా తిరుమలస్వామి

*మాడ్గులపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా కీలుబట్ల తిరుమలస్వామి సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంఎ డీవోగా పనిచేస్తున్న దండ జితేందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలానికి బదిలీ కావడంతో నూతన ఎంపీడీవోగా కీలుబట్ల తిరుమల స్వామి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఎంపీ డీవోగా బాధ్యతలు స్వీకరించిన తరుమల స్వామిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.



## కొండమల్లేపల్లిలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*



కొండమలే ్లపల్లి మండల కేంద్రంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత ఊరిలో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి శోభయాత్రగా ర్యాలీగా ప్రారంభించి చౌరస్తాలోని నాలుగు రోడ్లలో చ త్రపలి శివాజీ శోభ యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంభం యాదగిరిగౌడ్ మాట్లాడుతూ భారతదేశ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు అని అత్యంత శక్తివంతమైన మొగలుల దాడుల నుంచి హిందు మతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠ యోధుడికే దక్కుతుందన్నారు. యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని యోధుడు అని చ త్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎండీ జహీర్, బోడ కృష్ణ, కొత్త అఖిల్, భరత్, చందు, గోపి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**రాజాపేట,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాజాపేలో శివాజీ యంతి, చత్రపతి యువసేన యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి రాజు, గౌటే లక్ష్మణ్, ఎర్రగోకుల జస్వంత్, నెమిలె మహేందర్ గౌడ్, చల్మలపల్లి లక్ష్మణ్, కాయితి బాల్‌రెడ్డి, రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి, గ్రామ యువకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి బాధ్యతతో కృషి చేయాలి

### ...ఎమ్మెల్యే బాలు నాయక్

*చింతపల్లి,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

దేవాలయాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్లు ధర్మకర్తలు బాధ్యతతో కృషి చేయాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి ,వెంకటేశ్వర నగర్ (మాల్) శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల నూతన పాలక మండలి చైర్మన్‌లను దేవాదాయ ,ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నూతన కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. కమిటి సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. దేవాలయాల అభివృద్ధికి



ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి బాధ్యతతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, వూరే లక్ష్మణ్, అంగిరేకుల గోవర్ధన్, గోపాల్,హరినాయక్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,ఎన్ఎస్ యూఐ నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రమణారెడ్డి

*తుంగతుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*



తుంగతుర్తి మండల నూతన తహసీల్దార్‌గా చామల రమణారెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తిరుమలగిరి మండల తహశీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న యాదగిరిరెడ్డ మేడ ్చల్ జిల్లాకు బదిలీ అయ్యారు.

## పన్నితండా ప్రజల నీటి దాహార్తిని తీర్చిన ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి



**కొండమల్లేపలి, ఫిబ్రవరి 19ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుర్రపుతండ గ్రామపంచాయతీ పరిధిలోని పన్నితండా ప్రజలు నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని స్థానిక గుర్రపుతండ కాంగ్రెస్ పార్టీ నాయకుడ రమావత్ సేవా నాయక్ ఎంపీపీ దృష్టికి తీసుకవెళ్లగా సోమవారం ఎంపీపీ వెంటనే స్పందించి నూతన మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తండా వాసులు ఎంపీపీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ జగన్‌నాయక్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు ముడావత్ మంగ్యనాయక్, రాంకోటి వినోద్, ఎండీ ఖదీర్, రమేష్, అఖిల్, లస్కర్, కిషన్, నారాయణ, పత్యా, లక్ష్మి, నీల విజయ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజి వ్యవస్థలు పొడిగించాలని వినతి

*చింతపల్లి,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ చింతపల్లి బిసి కాలనీలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను పొడిగించి కాలనీవాసులకు ఇబ్బంది కలుగకుండా డ్రైనేజి పనులను మంజూరు చేయాలని కోరుతూ గోవింద్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ మాజి ముచ్చర్ల యాదగిరి, మాజి ఉప సర్పంచ్ సలీం, సిద్దిక్, గజ్జె శ్రీనివాస్, గోవిందు రఘు, గజ్జె అభినవ్,కొప్పుల శ్రీను, గుడెల్లి కోటేష్, రాజేష్, కొప్పుల శ్రీనాథ్, పాల్వాయి కార్తీక్, గునుకుల హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి ఎంపీడీఓగా శారదాదేవి

*వేములపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*

వేములపల్లి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా శారదాదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎంపీడీఓగా పనిచేసిన అవిరెండ్ల జానయ్య నారాయణపేట్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో శారదదేవిని ఎంపిడీవోగా నియమించారు. శారదదేవికి కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శారదాదేవి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



# పేద ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి మందడి నరసింహారెడ్డి

### ...ప్రథమ వర్థంతి సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి వెల్లడి



**చండూరు రూరల్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
పేద ప్రజలకు అనునిత్యం అండగా ఉంటూ, వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అమరుడు మందడి నరసింహారెడ్డి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజి ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం మందడి నరసింహారెడ్డి ప్రథమ వర్థంతిని పురస్కరించుకుని చండూరు మండల కేంద్రంలోని గుండ్రపల్లి ఆయన స్మారక స్థూపానికి , విగ్రహానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం చండూరు నుండి పుల్లెంల వరకు బైక్ ర్యాలీగా వెళ్లి గ్రామంలో నరసింహారెడ్డి విగ్రహానికి పల్లా వెంకట్ రెడ్డి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వర్థంతి సభలో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఫిబ్రవరి 1న నరసింహారెడ్డి మరణించారని,ఆయన మృతి బాధా కరమన్నారు. చండూరులో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడని కొనియాడారు. నియోజకవర్గానికి సాగు తాగు నీరు అందించాలని నక్కలగండి ప్రాజెక్టు సాధనకోసం అలుపెరగని పోరాటం చేశారని,నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు తదితర సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు.రెండు సార్లు పుల్లెంల ఎంపిటిసిగా ప్రజలకు సేవలను అందించాలని,వారి కష్ట సుఖాలలో పాలు పంచుకున్నారని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, అంజాచారి,తిరుపారి వెంకటేశ్వర్లు, బొల్గూరి నరసింహ, గురుజ రామచంద్రం, బచ్చునగోని గాలయ్య కురిమిద్దె శ్రీనివాస్, గిరి రామ,సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్; బొడ్డు వెంకటేశ్వర్లు, పల్లె యాదయ్య, ఉషయ్య,ఎండి కరీం,శివర్ల లింగస్వామి, దోటి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమార్కండేశ్వర యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**చండూరు,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షతన ఉభయ దేవాలయాల కమిటి ట్రస్ట్ కమి, మాస్టర్ వీవర్స్ కమిటి,చేనేత కార్మిక సంఘం మునుగోడు నియోజవర్గం, చండూరు పట్టణ పద్మశాలి యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ మార్కండేశ్వర యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంజి గంగాధర్, గౌరవ సలహాదారులుగా తిరందాసు ఆంజనేయులు, గంజి భిక్షం, చిట్టిప్రోలు మహేష్,ఉపాధ్యక్షులుగా చిలువేరు చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా గంజి అశోక్ కుమార్, సహాయ కార్యదర్శిగా చెరిపల్లి అశోక్,కోశాధికారిగా చిలుకూరి మణికుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా కలిమికొండ కిరణ్,క్రీడా కార్యదర్శిగా కర్నాటి రవి, ప్రచార కార్యదర్శిగా చెరుపల్లి సాయిరాం, కమిటి సభ్యులుగా సూరెపల్లి రాఘవేంద్ర,తిరందాసు భాస్కర్, బొల్ల శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ సేవాదృక్పదంతో సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం భిక్షమయ్య, గౌరవాధ్యక్షులు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారులు కోడి గిరిబాబు, ఉపాధ్యక్షులు పున్న ధర్మేందర్, కార్యదర్శి గంజి శ్రీను, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, మాస్టర్ వీవర్స్ అధ్యక్షులు తిరందాసు ఆంజనేయులు, రాపోలు సత్తయ్య రాపోలు వెంకటేశం, సంగెం భూపతి, రాపోలు ప్రభాకర్,రావిరాల రాజు, చెరుపల్లి వెంకన్న, సంగెపు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన తీర్మాణం చారీత్రాత్మక నిర్ణయం

### ...పానుగంటి విజయ్ గౌడ్



**మునుగోడు,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
బిసి కుల గణన తీర్మాణం చారీత్రాత్మక నిర్ణయమని, తీర్మాణాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌గౌడ్ బిసం సంఘాల ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ మాట్లాడుతూ బిసి కులగణనతో బిసిల సామాజిక స్థితిగతులు ,వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవచ్చని అన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా బిసి జనాభా లెక్కలు లేకపోవడంతో న్యాయ స్థానాలు రిజర్వేషన్లు కొట్టివేస్తున్నారని అన్నారు.జన గణనవల్ల స్థానిక సంస్థలలో చట్టసభలలో బిసిల వాటా తెలుసునతందని విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ పెంపుకు జనగణన ఉపయోగ పడుతుందని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో కులగణన ప్రవేశపెట్టిన బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తీర్మాణం ఆమోదించిన సిఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు ,స్థానిక శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని పూలమాలలతో సన్మానించినట్లు తెలిపారు. బిసిల పక్షాన సిఎ రేవంత్‌రెడ్డికి, మంత్రి ప్రభాకర్‌రెడ్డి,బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, క్యాబినెట్ మంత్రులకు,ఎమ్మెల్యేలకు , ఆమోదానికి మద్దతు తెలిపిన ఇతర పార్టీలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్

**పెద్దవూర, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**
మండలంలోని తుంగతుర్తి గ్రామంలో లో వోల్టేజీ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడు తుండడంతో ఎమ్మెల్యేకు విన్న వించగా 25కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను కుందూరు జైవీర్‌రెడ్డి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏఈ దాసయ్య, లైన్‌మెన్ రతన్‌సింగ్, గణేష్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, గ్రామస్తులు ఇరుమాది నర్సిరెడ్డి, ఇరుమాది శ్రీనివాస్‌రెడ్డి, ఇరుమాది వెంకట్‌రెడ్డి, ఇరుమాది లచ్చిరెడ్డి, ఇరుమాది పాపిరెడ్డి, జూపల్లి మల్లయ్య, రావుల వేణు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలి : మేదరి దేవేందర్



**పెద్దవూర, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**
కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివినప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని ఇంపాక్ట్ మోటివేషనల్ సర్టిఫైడ్ స్పీకర్ మేదరి దేవేందర్ అన్నారు. ప్రముఖ ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండేర్ శ్రీ గంప నాగేశ్వర్ సారధ్యంలో నల్లగొండ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఆఫ్ ఇంపాక్ట్ నూనె సుదర్శన్ ఆధ్వర్యంలో మేదరి దేవేందర్ సోమవారం ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనీగా నియమించబడ్డారు. ఈ సందర భంగా ఆయమన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, గురుకులాలల్లో ఉచిత వికాస తరగతులు, ఒత్తిడి నియంత్రించుకోవడానికి పరీక్షల పైన అవగాహన కౌన్సిలింగ్ నిర వ్వహణ కోసం ఉచితంగా తరగతులు నిర్వహిస్తామని అవసరమైన వారు మమ్మల్ని నెంబర్ 9704126090 సంప్రదించాలని కోరారు.

# మునుగోడు వార్త

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**నాగారం,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన నాగారం మండల పరిధిలోని ఫణిగిరి స్టేజి సమీపంలో సూర్యాపేట జనగాం ప్రధాన రహదారిపై సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం తిరుమలగిరి గ్రామానికి చెందిన చిర్రబోయిన నరేష్ తన సొంత పని నిమిత్తం నాగారం మండల కేంద్రానికి వచ్చి తిరిగి బైకుపై తిరుమలగిరికి వెళ్తుండగా ఫణిగిరి స్టేజి సమీపంలో ట్రాలీ ఆటోను వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని చికిత్త నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

# ముగిసిన కబడ్డీ పోటీలు

**పెద్దవూర, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



మండలంలోని తుంగతుర్తి గ్రామంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న అంతరాష్ట్ర కబడ్డీ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. గెలుపొందిన కమీటీలకు శివసాయి యూత్ ఆధ్వర్యంలో దేవస్థాన కమిటీ బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి సూర్యాపేట రూ.50వేలు, రెండో బహుమతి సాయి హాస్టల్ హైదరాబాద్ రూ.40వేలు, మూడో బహుమతి నవశక్తి హైదరబాబ్ రూ.30వేలు, నాలుగో బహుమతి తుంగతుర్తి రూ.25వేలు, ఐదో బహుమతి ఎపీ న్యూస్ మిషన్ రూ.25 వేలు, ఆరో బహుమతి గుంటూరు రూ.15వేలు, ఏడో బహుమతి నాగర్‌కర్నూల్ రూ.12వేలు, ఎనిమిదో బహుమతి నల్లగొండ రూ.10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో గుంటుక సైదిరెడ్డి, ఇరుమాది శ్రీనివాస్‌రెడ్డి, దుగ్యాల శంకర్, ఇరుమాది సత్యనారాయణరెడ్డి, ఇరుమాది వెంకట్‌రెడ్డి, జూపల్లి మల్లయ్య, తుంగతుర్తి గిరి, చిట్టిమాల లక్ష్మీనారాయణ, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు జరిగిన కాంప్లెక్స్ సమావేశం

**పెద్దవూర, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**
పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు కాంప్లెక్స్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో మండల నోడల్ అధికారి శేషు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధా ్యయులు తరి రాము, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, వెల్మగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హిమవంతరెడ్డి, జడ్పీహెచ్ఎస్ పులిచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.






## లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ పంగరెక్క సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు అదే గ్రామానికి చెందిన లారీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు తోటి డ్రైవర్ కుటుంబానికి అండగా ఉండేందుకు కలిసి సేకరించిన రూ. 23వేల నగదును సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లారీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ డ్రైవర్స్ సంక్షేమానికి లారీ డ్రైవర్ అసోసియేషన్ కృషి చేస్తుందని ఆపద సమయం లో లారీ డ్రైవర్లకు యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పిటిఐ ఉపాధ్యాయుని రోజారాణికి ఘన నివాళులు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో గత పదేళ్ళుగా ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ (పిటిఐ) ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న టి. రోజారాణి (47) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. సోమవారం ఆపాఠశాలలో తోటి ఉపాధ్యాయులు, ఎస్ఎంసి మాజీ సభ్యులు, విద్యార్థులు రోజారాణి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించి మౌనం పాటించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యా యురాలు రోజారాణి విద్యాభివృద్ధికి చేసిన సేవలు కొనియాడారు. పాఠశాలలోని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులతో కలుపుగోలుగా ఆండే ఆమె మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసి మాజీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునుకుంట్లలో శివాజీ జయంతి వేడుకలు

*కట్టంగూర్,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



ఛత్రపతి శివాజీ జయంతి సందర్భముగా మునుకుంట్ల గ్రామంలో యువ జన సంఘాల అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా నాయకులు ముడుసు బిక్షపతి మాట్లాడుతూ మాతృమూర్తి మాటకై నవాబుల పాలనపై తిరుగుబాటు బావుటా ఎగురవేసి స్వరాజ్య సామ్రాజ్య మే తన లక్ష్యంగా ధర్మ పరిరక్షణే తన ధ్యేయంగా ప్రజలచే జయహో ఛత్రపతి అనిపించుకున్న ధీరుడు వీర శివాజీ అని అన్నారు. ఈకార్య క్రమంలో గద్దగూటి సాయి,గుల్లి నరేష్, జడల శివ,రాహుల్, ప్రకాష్, హేమంత్,శివ,అజయ్ పాల్గొన్నారు.

## కౌన్సిలర్ రమేష్ జి ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఐదవ వార్డులో కౌన్సిలర్ రమేష్ జి ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విజయ విహార్ సమీపంలో నూతనంగా నిర్మించబోయే శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ రాజ్యస్థాపన కోసం కత్తిపట్టిన యోధుడు, ఓటమి ఎరుగని ధీరుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు భారత మాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, మంగ్తా నాయక్, ఏబివిఎస్ఎస్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్‌నాయక్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఆదాస్ విక్రమ్, చంద్రమౌళి నాయక్, అరె కటక సంఘం నాయకులు అశోక్



జి, ఈశ్వర్ జి, రుక్మోజి, మోహన్ లాల్, నర్సింగరావు, చందోజి, జాంగిర్ శివ సాయి, నవీన్, రామచందర్, యాదిలాల్, బిజెపి నాయకులు రామా రావు, తంగరాజు, బుచ్చిలింగం రాజు, టిఆర్ఎస్ నాయకులు మధు, వెంకట్,నిరంజన్ గౌడ్, వీరయ్య, కట్టెబోయిన చంద్రయ్య, సిపిఐ నాయకులు నాగార్జున, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*



ధర్మ పరిరక్షణతోపాటు సామాజిక దురాచారాలపై వీరోచితంగా పోరాడిన మహనీయుడు ఛత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలని టిపిసిసి మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ అన్నారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మహానుయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, నాయకులు నాగంపల్లి కిషోర్ కుమార్, శివాజీ యువజనం సంఘం అధ్యక్షులు లింగస్వామి, శ్యాంసుందర్, పిశాటి మాధవరెడ్డి, శంకర్, శ్రీను, నర్సింహ్మా, రాములు, జానయ్య, ప్రవీణ్, తిరుమలయ్య, దేవయ్య, వినయ్ కుమార్, మధు, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా అఖండ భారతదేశాన్ని ఆక్రమించే రాజుల పాలిట సింహ స్వప్నంగా విరాజిల్లిన యోధుడు ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతిని పురస్కరించుకుని సోమవారం హిందూ వాహిని వాహిని ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో స్థానిక మునుగోడు చౌరస్తా వరకు అనంతరం పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ శివాజి మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శివాజి మహారాజ్ విగ్రహాన్ని జీప్‌పై ఊరేగించారు.గ్రామప్రజలు ముఖ్యంగా



యువత అధిక సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ ఘనంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని రాజు, మేడబోయిన శ్రీనివాస్, కన్నెబోయిన నరసింహ, గూడూరు అంజిరెడ్డి, నోముల నాగరాజు, పాలకూరి రమేష్, శివ, రాజు, రాజేష్, నరేష్, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం 60 వేలు

### గత సంవత్సరం కన్నా పెరిగిన ఆదాయం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలలో భాగంగా అగ్నిగుండాలు సందర్భంగా వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కట్నాలు కానుకల ఒక్క రోజు హుండీ ఆదాయం రూ.60,580 వేల రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.గత ఏడాది ఇదే రోజు ఆదాయం 44 వేల రూపాయలు రాగా ఈ ఏడాది 60 వేల రూపాయలు వచ్చినట్లు సమాచారం.భక్తుల సంఖ్య పెరగడంతో ఆదాయం కూడా పెరిగిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కె.మహేంద్ర కుమార్, ఆలయ ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ ,ఎ.పి. జి.వి.బి నార్కట్‌పల్లి బ్రాంచి సిబ్బంది,వివిధ దేవాలయాల డిప్యు టేషన్ సిబబ్బంది ,ఆలయ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతికి ఘననివాళులు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



హిందూ ధర్మ పరిరక్షణకు జీవన పర్యంతం అవిరామ కృషి చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం అందరికీ ఆదర్శనీయం, అనుసరణీయమని బిజెపి జిల్లా సీనియర్ జిటిజన్ సెల్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్ రావు అన్నారు. సోమవారం శివాజి చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన సిందె అంజయ్య ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆకుటుంబాన్ని ఆదుకునేందుకుగాను ఆరెకుల సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో సేకరించిన రూ. 44వేల నగదును ఆర్థిక సాయంగా మృతుడి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగంపల్లి శ్యాంసుందర్, గ్రామ అధ్యక్షుడు మురాల రామలింగస్వామి, ప్రధాన కార్యదర్శి నాగంపల్లి కిషోర్ కుమార్, లడే రాములు, మురాల తిరుమలేష్, రామకృష్ణ, శేఖర్, శ్రీనివాస్, వినయ్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# జాతరకు ముస్తాబైన సమ్మక్క సారలమ్మ



## కొండలమధ్య కొలువైన కొంగుబంగారం
## గిరిజనుల ఆరాధ్యదైవం
## జాతరకు విశేషంగా తరలి రానున్న భక్తులు
## అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్న చైర్మన్ వెంకట్‌రెడ్డి

**పెన్‌పహాడ్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో కొండల మధ్య కొలువుదీరిన గిరిజనుల ఆరాధ్యదేవతలు సమ్మక్క సారలమ్మ జాతర ఈ నెల 21 నుండి 24 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. వరంగల్ జిల్లాలోని మేడారం గ్రామంలో కొలువదీరిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద జాతర జరుగుతుండా, ఆదే రోజుల్లో చిన్న సమ్మక్క సారలమ్మ జాతరగా పేరొందిన గాజుల మల్కాపురం గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర ఎన్నో ఏండ్లుగా కొనసాగుతోంది, ఈ జాతరకు గిరిజన తండాలనుండి వివిద ప్రాంతాలలో స్థిరపడ్డ ఉద్యోగులతోపాటు జిల్లా నలుమూలలనుండే కాకుండా, వివిద ప్రాంతాలనుండి ఎంతోమంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకోనున్నారు.వారి మొక్కులలో భాగంగా నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించనున్నారు. పోటెత్తి రానున్న భక్తులకు ఆలయం వద్ద అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ నాతల వెంకట్‌రెడ్డి తెలిపారు. జాతర సందర్భంగా దాత సహకారంతో తెలుగు రాష్ట్రాల స్థాయి డాన్స్‌బేబి డాన్స్,మహిళల కోలాట పోటీలను నిర్వహించనున్నట్లు చైర్మన్ తెలిపారు. క్రీడాసక్తి గలవారు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా క్రీడలలో పాల్గొనవచ్చని తెలిపారు. అదేవిదంగా జాతరవద్ద దేవిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న సమ్మక్క సారలమ్మకు సమర్పించనున్న బోనాలను ప్రతి ఇంటి నుండి4 మహిళలు ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకురానుండగా, జాతర సందర్భంగా గ్రామానికి విచ్చేసిన బందుమిత్రుల రాకతో పండగ వాతావరణం నెలకొననున్నది.ఈ జాతర సందర్భంగా సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడానికి రాష్ట్ర సివిల్ సప్లై , ఇరిగేషన్ శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ,మాజి మంత్రి గుంటకంట్ల జగదీష్‌రెడ్డి, మాజి మంత్రి ,కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డిలు విచ్చేయనున్నట్లు ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు.

## ఫిజికల్‌డైరెక్టర్‌గా ఎంపికైన జిల్లేపల్లి శోభన్‌బాబుకు సన్మానం



**మునగాల,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ఇటీవల వెలువడిన గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫలితాలలో మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి శోభన్ బాబు గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా ఎంపికైన సందర్భంగా మాజీ వార్డు సభ్యులు మచ్చ మంగతాయరమ్మ శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి జూనియర్ కాలేజ్ అధ్యాపకుడు ఉద్యోగం సాధించడం అభినందనీయం అని ఆమె అన్నారు. మండలంలో తాడ్వాయి గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శోభన్‌బాబు, తల్లిదంరడులు జిల్లేపల్లి వెంకటయ్య, మైసమ్మ, అన్నయ్య సుమన్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**చింతలపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పవర్ ప్లాంట్ హెడ్ పాపారావు అన్నారు. సోమవారం మండలపరిధిలోని బుగ్గమాదవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో జువారి పరిశ్రమ సిఎస్ఆర్ నిధుల నుండి రూ.1లక్ష 80 వేలు వెచ్చించి నిర్మించిన టాయ్‌లెట్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు టాయ్‌లెట్స్‌లేక పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని జువారి పరిశ్రమ యాజమాన్యం సిఎస్ఆర్ నిధులనుండి నిర్మాణం పూర్తి చేసి అందించడం జరిగిందన్నారు. ఇవేగాకుండా పరిశ్రమ యాజమాన్యం, పరిసర ప్రాంతాలలో అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టామని, గ్రామాల అభివృద్ధికి సహకరించామన్నారు. టాయ్‌లెట్స్ నిర్మించినందుకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పరిశ్రమ యాజమాన్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో హెచ్ఆర్.హెడ్ పద్మాసింగ్, పాఠశాల ఉపాధ్యాయుడు మాన్‌సింగ్, సీఎస్ఆర్ సీనియర్ మేనేజర్ కరణం లుగేంద్ర పిళ్లే, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఛత్రపతికి ఘననివాళులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** హిందూ ధర్మ పరిరక్షణకు జీవన పర్యంతం అవిరామ కృషి చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం అందరికీ ఆదర్శనీయం, అనుసరణీయమని బిజెపి జిల్లా సీనియర్ జిటిజన్ సెల్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్ రావు అన్నారు.సోమవారం శివాజి చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు.



# ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**తుర్కపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త :** మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలని, చిన్న లక్ష్మాపూర్ గ్రామ ప్రజలు, తెలంగాణ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఉండాలని శివయ్యని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌బాబు నాయక్, నాయకులు పాల్గొన్నారు.



## విద్యతోపాటు దేశభక్తిని అలవర్చుకోవాలి



**కోదాడ రూరల్,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**
విద్యార్థులు బాల్యం నుంచి విద్యతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున అన్నారరు. సోమవారం కోదాడ పట్టణానికి చెందిన న్యాయవాది తూములూరి సీతారామరాజు, మంజుల దపంతుల కుమారుడు ఎన్‌సీసీ విద్యార్థి హర్షిత్ సాయి గత నెలలో రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన పరేడ్‌లో ప్రధానమంత్రి, రాష్ట్రపతికి గాడ్ ఆఫ్ హానర్‌గా పాల్గొన్న సందర్భంగా కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా నుండి ఏకైక విద్యార్థిగా హర్షిత్ సాయి పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కోదాడకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాస్ నాయుడు, శరత్‌బాబు, సీతారామరాజు, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, వెంకట్‌రావు, పాలేటి నాగేశ్వరరావు, కోటిరెడ్డి, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, తమ్మినేని హనుమంతరావు, చలం తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సతీష్ యాదవ్



**మాడ్గులపల్లి ,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**
మాడ్గులపల్లి మండలం కల్వల పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల సతీష్ యాదవ్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా నియామకం చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం చింతకాయల సతీష్ యాదవ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా తన నియామకానికి సహకరించిన డిసిసి అధ్యక్షులు కేతావాట్ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అరుణ్‌రావు, ఎల్లారెడ్డిలకు, కల్వలపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసాని ప్రభాకర్‌రావు, తిరుగుడు సోమయ్య, ఉప్పునూతల నాగరాజు, కేసాని రాజు, చింతకాయల నాగరాజు, చిట్యాల యల్లయ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్ష బాధ్యతతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, గ్రామంలో పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

## జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**ప్రభాతవార్త, సూర్యాపేట ::** 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకటరావు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 345 ఉన్నత పాఠశాలల్లో రెగ్యులర్ విద్యార్థులు 11,946 మంది ప్రైవేటు విద్యార్థులు 12,133 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాను 25 జోన్‌లుగా విభజిస్తూ నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతులను కల్పిస్తున్నట్లు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్‌లను మూసివేయించాలని, సెల్‌ఫోన్‌లను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని ఆదేశించారు. విద్యార్థుల్లో భయాందోళనను తొలగించి,



ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, సీఈవో అప్పారావు, డీఆర్డీవో మధుసూదన్‌రాజు, విద్యాశాఖ పర్యవేక్షకులు శ్రీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి

**- డీఈవో అశోక్**



**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** మార్చి నెలలో జరిగే రాష్ట్రవ్యాప్త 10వ తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్నల్ పరీక్షల మార్కుల నమోదు ప్రక్రియను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో పాఠశాలల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించి సబ్జక్టలలో ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ మంచిమార్కులు సాధించేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, బడుగు వర్గాలకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి వారు ఉన్నత స్థానానికి ఎదిగేలా మోటివేట్ చేస్తూ మార్గదర్శకం చేయాలన్నారు. అనంతరం ఆయన మండలంలోని బూరుగడ్డ పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడి సంఘటన విషయమై పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి ఏం జరిగింది అనే విషయం మీద సమాచారం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జయవాణి, ఎం ఈవో సైదానాయక్, డిఈవో సిసి శ్రావణ్‌కుమార్, హెచ్‌ఎం కాంతయ్య, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.



# ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి

- ఎపిక్ కార్డులు పంపిణీ చేయండి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**ప్రభాతవార్త, సూర్యాపేట:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారులు, అదనపు కలెక్టర్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాల వారిగా పోలింగ్ కేంద్రాల వివరాలు అలాగే బీఎల్ఓలు ఎప్పటికప్పుడు ఓటరు నమోదు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా పెండింగ్‌లో ఉన్న 6,7,8 ఫారాలను పూర్తి చేయాలన్నారు. థర్డ్ జెండర్, మహిళలు, 18-19 ఏళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని, అలాగే ప్రతిరోజు ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపరచాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ.వెంకట్‌రెడ్డి, ఆర్‌డిఓలు కోదాడ సూర్యనారాయణ, సూర్యాపేట కృష్ణయ్య, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఆయా నియోజకవర్గాల తహసిల్దార్లు, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అధికారులు తప్పక పాల్గొనాలి

**ప్రజా అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ్**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో జిల్లా, మండల స్థాయి అధికారులు ఆయా చోట పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలకు అందిన 319 దరఖాస్తులలో 215 పరిష్కరించడం జరిగిందని, అలాగే 104 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిఈఓ అప్పారావు, పిడి మధుసూదన్‌రాజు, డిఎఫ్‌క్ష సతీష్‌కుమార్, డిఎస్ఓ మోహన్‌బాబు, డిటిడిఓ శంకర్, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటచలం, ఎఫ్‌డిఓ రూపేందర్ సింగ్, ఏ.ఓ సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అన్యాక్రాంతం అవుతున్న పెంచికల్‌దిన్న ఊర చెరువు



**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామ ఊరచెరువు అన్యాక్రాంతం అవుతుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకటరావుకు గ్రామస్థులు సోమవారం వినతిపత్రం అందజేశారు. పెంచికల్‌దిన్న గ్రామంలో ఊరచెరువు దాదాపు 150 ఎకరాలు ఉన్న ఊరచెరువు చుట్టుపక్కల పొలాలువారు తరుచు కబ్జాలకు పాల్పడుతున్నారని ఈ ఊరచెరువు కింద దాదాపుగా 170 ఎకరాలు సాగు భూములుగా ఉన్నాయని, ఆ భూముల సన్న చిన్నకారు రైతుల వ్యవసాయం ఊరచెరువుపై ఆధారపడి ఉందని, చెరువు యొక్క నీటి ప్రవాహమే వారి వ్యవసాయానికి జీవనాధారమని కబ్జాదారుల నుండి ఊరచెరువును కాపాడి రెవిన్యూ రికార్డుల ప్రకారం వాస్తవ భూమిని, గ్రామంలోని రైతులను కాపాడాలని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊట్కూరి సైదులు, రైతులు సుంకర వెంకటేశ్వరరావు, సిరికొండ కృష్ణ, నాయిని సైదులు, సిద్ధపంగ సైదులు, సిద్దపంగ శ్రీను, కందుల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# నేడు యాదాద్రిథర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఎదుట ప్రజాభిప్రాయ సేకరణ



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ఈనెల 20న దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న యాదాద్రిథర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఎదుట రెండవ సారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టేందుకు ఏర్పాట్లను సిద్ధం చేశారు. కేంద్ర పర్యావరణ అనుమతుల కోసం ఇచ్చిన అదేశాల మేరకు మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికే దాదాపుగా పరిహారం అందజేశారు. పూర్తిగా గ్రామాలను కోల్పోయిన కపూర్‌తండా, మోదులకుంటతండా వాసులకు పునరావసకాలనీ నిర్మాణం చేపట్టారు. జాతీయ హరితట్రిబ్యునల్ అదేశాలతో పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదంటూ నిర్ధారణ చేసేందుకు రెండవసారి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టారు. మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, వైటిపిఎస్ డిఎస్‌పి ఇ.రవీందర్‌ల అధ్వర్యంలో దాదాపు 700మంది పోలీస్ సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ప్లాంట్ వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అందోళనకారులను ముందస్తుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సజావుగా ప్రజాభిప్రాయ సేకరణ జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# వాహన యాజమానులు ఖచ్చితంగా రోడ్డు నిబంధనలు పాటించాలి

## మిర్యాలగూడ ఎంవిఐ వీరస్వామి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా లాల్‌కోట వీరస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన అధికారులు బదిలీపై వెళ్లడంతో నారాయణపేట్ జిల్లా అర్టీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీరస్వామి బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. వీరస్వామి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి మండలం కుర్రమొద్ద గ్రామం కాగా 2012లో ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో పాటు రంగారెడ్డి తదితర జిల్లాలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాహన యాజమానులు ఖచ్చితంగా రోడ్డు నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా గూడ్స్ వాహనదారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వానికి పన్ను చెల్లించాలన్నారు. భద్రతాపరమైన రేడియం స్టిక్కర్లు వేయించడంతో పాటు, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, ట్యాక్స్‌కు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఖచ్చితంగా వాహనంతో పాటు ఉండాలన్నారు. లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు మాత్రమే వాహనాలను అప్పగించాలన్నారు. అటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా లైసెన్స్‌తో పాటు హెల్మెట్‌ను కలిగి ఉండాలన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరస్వామికి సిబ్బంది సాధనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

# శివాజీమహారాజ్‌ను ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలి

## -హిందువాహిని అధ్వర్యంలో జయంతి వేడుకలు




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

చత్రపతి శివాజీ మహారాజ్‌ను ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. సోమవారం హిందువాహిని అధ్వర్యంలో చత్రపతి శివాజీమహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన శివాజీమహారాజ్ చిత్రపటం వద్ద మున్సిపల్‌చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శివాజీమహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని హిందువాహిని సభ్యులు ఎమ్మెల్యేని కోరగా సానుకూలంగా స్పదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందుధర్మాన్ని కాపాడేందుకు మొగల్‌చక్రవర్తులతో అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు శివాజీమహారాజ్ అన్నారు. అయన పోరాట స్పూర్తిని నేటి యువత అదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యవాహక్ బంటు జనార్ధన్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పెద్దబోయిన వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, బిజెపి నాయకులు వనం మదన్‌మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, హిందువాహిని జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పందిరి మధు, పట్టణ అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షులు రాజేష్, ఉదయ్, రావుల నాగరాజు, అజయ్, పరమేష్, బాలకృష్ణ, జగన్, నరేష్, వినయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



విధి నిర్వహణలో హోమ్‌గార్డ్స్ పాత్ర ఎంతో కీలకమైందని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్‌పిని మిర్యాలగూడ హోమ్‌గార్డ్స్ సబ్ డివిజన్ అధ్యక్షులు కోడిరెక్క కిరణ్‌కుమార్ అధ్వర్యంలో కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ విధుల్లో హోమ్‌గార్డ్స్ నిజాయితీగా పనిచేసి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకరావాలన్నారు. వృత్తిపరమైన సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. హోంగార్డ్స్ యాదగిరి, నాగేందర్, రమణ, అనిల్, సర్దార్‌నాయక్, హాజిబాబా పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాల్వ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలో అస్తవ్యస్తంగా జరుగుతున్న సాగర్ రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ సోమవారం కోరారు. పట్టణం మీదుగా చేస్తున్న జడ్చర్ల-కోదాడ రహదారి విస్తరణలో చేపడుతున్న గుత్తేదారు నిబంధనలు పాటించడం లేదన్నారు. నిబంధనల మేరకు రోడ్డు వెడల్పు చేయకుండానే డ్రైనేజీ కాల్వలను నిర్మిస్తున్నాడని, వాటర్‌పైప్‌లైన్ వెంట విద్యుత్ స్తంబాల మీదుగా డ్రైనేజీ నిర్మిస్తున్నట్లు అరోపించారు. ఎంత మేరకు రోడ్డు వెడల్పు చేస్తున్నారన్న విషయం కూడా ప్రామాణికం లేకుండా ఒక్కో చోట ఒక్కో విధంగా నిర్మిస్తున్న పనులను కలెక్టర్ పరిశీలించాలని కోరారు.






# గిరిజనుల అరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మిర్యాలగూడ నియోజకవర్గంలో నిర్వహించే గిరిజనుల అరాధ్యదైవం సద్గురు శ్రీశ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరై ఐక్యత చాటాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌అర్) అన్నారు. సోమవారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో బంజారా పెద్దలు, గిరిజన ప్రముఖులతో సమీక్షా సమావేశం అర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ప్రభుత్వం పరిరక్షిస్తుందని, అందులో భాగంగా సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుతున్నట్లు పేర్కొన్నారు. 24న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంత్ జయంతిలో రాజకీయాలకతీతంగా బంజారాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, స్కైలాబ్‌నాయక్, ఎంపిపి బాలాజీనాయక్, హతిరాంనాయక్, రవితేజ, రతన్‌సింగ్‌నాయక్, చిట్టిబాబునాయక్, మాలోతు దరథనాయక్, నాగునాయక్, మాన్యానాయక్, సిద్దూనాయక్, అశోక్, లింగానాయక్, శ్రీహరి, ప్రకాస్, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డిఈ వెంకటేశ్వర్లుపై సస్పెన్షన్?

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మిర్యాలగూడ డివిజనల్ విద్యుత్ డిఈ వెంకటేశ్వర్లను సస్పెండ్ చేస్తూ ట్రాన్స్‌కో సిఎండి సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల త్రిపురారం మండలంలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరిగి ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయపడ్డారు. ఎల్‌సి తీసుకోవడంలో నిర్లక్ష్యం, వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను సస్పెండ్‌చేసినట్లు తెలిసింది. త్రిపురారం మండల సబ్‌స్టేషన్ వద్ద రైతులు రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరా కోసం పెద్ద ఎత్తున ధర్నా చేయడంతో పాటు ఈ విషయాన్ని సిఎండి దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు సమాచారం. కాగా నల్లగొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ విషయమై డిఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా తనకేలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు.

# కొనతం మహేందర్‌రెడ్డికి అరుదైన సత్కారం

**మోత్కూరు,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**

మోత్కూరు మండలం అరెగూడెం గ్రామానికి చెందిన కొనతం మహేందర్ రెడ్డికి కృషి విజ్ఞాన కేంద్రం రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ ఐసిఏ ఆర్ మెట్ట పంటల పరిశోధన సంస్థ వారి పిఆర్‌జి 176 అనే కంది పంట సాగు చేసి మంచి దిగుబడులు సాధించినందుకు హైదరాబాదులో నిర్వహించిన రైతు సదస్సులో మహేందర్ రెడ్డికి ఉత్తమ కంది సాగు రైతుగా గుర్తించి ప్రశంసా పత్రాన్ని సోమవారం అందజేశారు.



# ఈనెల 21 నుండి 26 సమ్మక్క సారక్క ఉత్సవాలు

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
నాగార్జునసాగర్ వద్ద ఉన్న పొట్టి చలమ క్రాస్‌రోడ్ వద్ద ఉన్న మేడారం సమ్మక్క సారళక్క దేవతల జాతర మహోత్సవాలు ఈనెల 21 నుండి 26 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు సమ్మక్క సారలమ్మ ఉత్సవాల ఆర్గనైజర్ గుంజ కృష్ణం రాజు తెలిపారు. సోమవారము ఆలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని దూరం నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ ఉత్సవాలకు నాగార్జునసాగర్ శాసన సభ్యులు నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు, రియల్ ఎస్టేట్ సర్దార్ బాలు ఆలయ ధర్మకర్త అధ్యక్షులు గుంజి అంజమ్మ, కార్యదర్శి నాగపూరి లక్ష్మి రామస్వామి, నాగపురి వెంకటపతి రాజు, పాల్గొంటారని తెలిపారు. అమ్మవారికి సారే పసుపు కుంకుమ బెల్లం హుండీలతో తమ మొక్కులు తీర్చుకుంటే బాధలు తొలగిపోతాయని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయం వద్ద



తాగునీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర సమావేశం

**కేతేపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
కేతేపల్లి మండల కేంద్రంలో రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర గురించి మండల సమావేశం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు రాచకొండ గోపి మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర యాదగిరి గుట్ట యాదాద్రి లక్ష్మి నరసింహా స్వామి గుడి దగ్గర నుండి ప్రారంభమై చార్మినార్ బాగ్యలక్ష్మి అమ్మవారి గుడి దగ్గర ముగుస్తుంది. మార్గం మధ్యలో 22వ తేదిన నకిరేకల్ నియోజకవర్గంకి ప్రవేశించడం జరుగుతుంది. కావునా మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, సీనియర్‌నాయకులు చెరుకు రోశయ్య, బొడ్డుపల్లి నర్సింహ్మా, రాచకొండ శ్రీనివాస్, మండల ప్రధాన



కార్యదర్శులు బెజవాడ సతీష్, పిట్టల వెంకట్, గోవనబోయిన కృష్ణ, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు బొజ్జ సుధాకర్, ఐతగోని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌పై నుండి పడి యువకుడు మృతి

**నూతనకల్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
బైక్‌పై నుండి పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి లోని చిల్పకుంట్ల గ్రామానికి చెం



దిన బిక్కి పృధ్వి నూతనకల్ తంతాలపల్లి ప్రధాన రహదారిపై ప్రయాణిస్తుండగా, ప్రమాదవశాత్తు బైక్ విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టడంతో పృధ్వి బైక్‌పైనుండి కింద పడటంతో స్పృహ కోల్పోయాడు. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు పృధ్వి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాపునత చేస్తున్నట్లు ఎస్ఐ జూకూరు సైదులు తెలిపారు.

# ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు

**నూతనకల్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ మేనేజర్ తుమ్మ చిరంజీవి, బొడ్డుపల్లి అంజయ్య, మారగాని సైదులు, పయ్యావుల సురేష్, తాళ్లపల్లి శ్రీను, లింగయ్య, నకిరేకంటి రవి, దాసు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాలంలో పదవ తరగతి మార్కుల నమోదు ప్రక్రియ

**నూతనకల్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను అంతర్జాలంలో నోమోదు చేసిన ప్రక్రియను మండల మానిటరింగ్ అధికారి శివయ్య, ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకేపల్లిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే నమోదు చేయాలని అన్నారు. సబ్జెక్టులవారిగా 20 మార్కులకు వేసిన రికార్డులను ప్రాజెక్టు వర్కుకు సంబందించిన వివరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలన బృంద సభ్యులు బాసిత్ అలీ, బోస్‌బాబు, షాబుద్దిన్, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, సోమయ్య, రజిత, జయమ్మ, అవిలయ్య, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**మోతె,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, జెడ్పీటిసి పి.పుల్లారావులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాంపురంతండా, బోడ బండ్లగూడెం, నేరేడువాయి, గోపతండ, నరసింహాపురం, కరక్కాయల గూడెం గ్రామాలలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులనుండి మంజూరు చేసిన సిసి రోడ్లకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతుందున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

# గుర్రంపోడ్ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. కిరణ్‌కుమార్

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ నూతన తహశీల్దార్‌గా జి. కిరణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన మహ్మద్ తౌఫిక్ అహ్మద్ గుడిపల్లి తహశీల్దార్‌గా బదిలీపై వెళ్ళడంతో వికారాబాద్ జిల్లా కార్యాలయంలో డిఏఓ గా విధులు నిర్వహిస్తున్న జి. కిరణ్‌కుమార్ ఇక్కడికి వచ్చారు. మండల రెవిన్యూ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ పరుద్దీన్, ఆర్ఐలు మురళీకృష్ణ, ప్రతాప్, సర్వేయల్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు కిషన్, గిరి, రాంరెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్, యాదయ్య, రామకృష్ణ, ఆపరేటర్ శివ పాల్గొన్నారు.

# ఉచిత హెల్మెట్ల పంపిణి

**త్రిపురారం,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండలంలోని పెద్ద దేవులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత హెల్మెట్లను పంపిణి చేసినట్లు ఫౌండేషన్ డైరెక్టర్ ఎంఏ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణం చేస్తే ప్రాణాపాయం ఉంటుందని, ఎంతోమంది వివిద రోడ్డు ప్రమాదాలలో మరణించిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. హెల్మెట్‌ల వినియోగంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రయాణ సమయంలో హెల్మెట్ వాడాలన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మునీర్, చంద్రశేఖర్, రియాన్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.పం తులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామావత్ రవి, గ్రామస్తులు రాజారాం సింగ్, భిక్షం, రసూల్, ఉపాధ్యాయులు కిషోర్ నాయక్, శంకర్, మల్లయ్య, లక్ష్మి, కళ్యాణి, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# నూతన డిఎస్పీని సన్మానించిన మండల నాయకులు

**నూతనకల్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
సూర్యాపేట నూతన డిఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి.రవిని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, యువజన నాయకులు జటంగి గణేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం అక్రమ టెండర్ల విషయంలో ఎక్సైజ్ అధికారులకు తప్పుడు వివరాలు చెప్పిన నిర్వాహకులు



<u>రాజాపేట,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:</u>
రాజాపేట మండలం చిన్న మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా మద్యం విక్రమయం అక్రమంగా టెండర్లు చేపట్టన నిర్వాహకులు సోమవారం విచారణకు వచ్చిన ఎక్సైజ్ సీఐ దీపికకు తప్పుడు వివరాలను నిర్వాహకులు తెలిపారు. ఇటీవల అనధికారికంగా మద్యం విక్రయం అక్రమ టెండర్లు నిర్వహించి చివరకు ఇద్దరు వ్యక్తులలో ఒకరైన ఎక్కువ పాట పాడిన వ్యక్తికి రూ.45వేలకు మద్యం విక్రయించేందుకు అనుమతిచ్చారు. ఎక్సైజ్ అధికారులు జోలికి రాకుండా చూసుకుంటామని జాతర నిర్వాహకులు హామీ ఇచ్చారు. అట్టి డబ్బులను సమ్మక్క సారలమ్మ గద్దెల వదన నీటి ట్యాంకును నిర్మించుకునేందుకు వెచ్చిస్తామని నిర్వాహకులు మద్యం టెండర్‌దారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. తాము డబుబ్లఉ తీసుకోవడం లేదని, ఎలాంటి టెండర్లు వేయలేదని నిర్వాహకులు అధికారులను బుకాయించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అక్రమ మద్యం టెండర్ల విషయంలో విచారణ చేపట్టిన ఆలేరు ఎక్సైజ్ సిఐ దీపిక మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో జాతర కొనసాగేందుకు మహిళలు జాతరణలో పాల్గొనేందుకు మద్యం విక్రయించకూడదని ఆదేశాలు చేసినట్లు తెలిపారు. ఒకవేళ మధ్యాహ్నం విక్రయిస్తే సంబంధిత ఆధారాలను తమకు తెలియజేస్తే వెంటనే నిర్వాహకులపై మద్యం విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేల మంది పాల్గొని జాతరలో ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా మద్యం విక్రయించకూడదని దీపిక హెచ్చరించారు.

---

# సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

<u>తుర్కపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:</u>
సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం నుండి సేవాలాల్ మహారాజు జయంతి వేడుక ప్రాంతం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులను ధరించి రాయిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22వ తేదీన యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో దేవా నాయకుల మర్రి తండా వద్ద జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో బంజారా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసారి సేవాలాల్ జయంతి కోసం ఆలేరు నియోజకవర్గానికి రూ.96వేల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం అని అన్నారు. బంజారాలకు హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేశారని గత ప్రభుత్వం బంజారాల కోసం సెలవు ప్రకటించలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల తరపున ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి



పురస్కరించుకొని ఆప్షనల్ సెలవు దినాన్ని ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన జిల్లాలో కూడా బంజారా భవనంతో పాటు బంజారా మందిరాన్ని నిర్మించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, తహసిల్దార్ దేశ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తిశ్రద్ధలతో భజన

### -వివాహ దినోత్సవ సందర్భంగా ప్రసాద వితరణ చేసిన బెజుగం చంద్రశేఖర్ స్వప్న దంపతులు

<u>రాజాపేట,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:</u>
అత్యంత భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాల్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, కూనూరు బిక్షపతి,



మహంత్ మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, ఉప్పల రమేష్, బిర్రు శ్రీను, వెంట వెంకటేశం, భద్రప్ప, ఎక్కల దేవి నర్సింలు, బిర్రు భాగ్యలక్ష్మి, అమృత తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమరిపంచారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. వివాహ దినోత్సవం సందర్భంగా బెజుగం చంద్రశేఖర్, స్వప్న దంపతులు ప్రసాదం పంపిణీ చేశారు. దంపతులకు అర్చకులు ఆశీర్వచనం చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

---

# యాదాద్రి మేడారం చల్లూరు తల్లులను దర్శించుకున్న ప్రముఖులు

<u>రాజాపేట,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:</u>
రాజాపేట మండలం యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర అమ్మవార్లను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గోశాల ఇన్చార్జి అగర్వాల్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ వేణుగోపాల్, రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం మండల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, పెల్ల నర్సింలు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు వారిని గౌరవంగా సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.






## పాఠశాల గ్రంధాలయానికి పుస్తకాల బహుకరణ

<u>ఆత్మకూరు(ఎం),ఫిబ్రవరి19, ప్రభాతవార్త:</u>



ప్రముఖ పారిశ్రామిక వేత్త, సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు స్థానిక జి.ప.ఉ.పా.ఆత్మకూరు(ఎం) పాఠశాల గ్రంధాలయానికి సుమారు రూ.5వేలు విలువ గల పుస్తకములను పాఠశాల ప్రార్థన సమయంలో బహుకరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులను గ్రంధాలయం మనో వికాసానికి దోహదం చేస్తుందని, కనుక ప్రతీరోజు విద్యార్థులు గ్రంధాలయం సందర్శించాలని, పుస్తకపఠనం చేయాలని కోరారు. అదేవిధంగా రేపటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.అరవిందరాయుడు, లైబ్రరీ ఇన్‌చార్జి ఎస్.అశోక్‌రెడ్డి, ఎస్‌వీఎం స్కూల్ కరస్పాండెంట్, గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య గౌడ్, పీఏసీఎస్ బ్యాంక్ సీఈఓ యాస కిరణ్ రెడ్డి, యువజన నాయకులు తవిటి వెంకన్న, తొండల అనిల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

<u>ఆత్మకూరు(ఎం),ఫిబ్రవరి19, ప్రభాతవార్త:</u>
మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ చౌక ధరల దుకాణం రేషన్ డీలర్ తవిటి మల్లారెడ్డి గుండెపోటుతో మరణించారు.



మృతుని కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్‌ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.50వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఏలుగుల రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్, ఉపాధ్యక్షులు సుర్వీ వెంకటేష్ గౌడ్, కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏలూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అప్రకటిత కరెంటు కోతలు నివారించాలి

<u>గుండాల,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:</u>
గుండాల మండలంలో అప్రకటిత కరెంటు కోతలు నివారించి వ్యవసాయానికి నాణ్యమైన కోతలు లేని కరెంటు ఇవ్వాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గుండాల మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి విలేకరులతో మాట్లాడుతూ.. గుండాల మండలంలో ఒక పక్క భూగర్భ జలాలు అడుగంటి, మరోపక్క సాంకేతిక కారణాల వల్ల గతం వారం రోజులుగా గంటల తరబడిగా కరెంటు సరిగా రావడం లేదని తెలిపారు. లోపాలు లేని, నాణ్యమైన కోతలు లేని కరెంటు ఇవ్వకపోతే మండల వ్యాప్తంగా అన్ని సబ్ స్టేషన్‌ల ముందు రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




# ఫణిగిరి గట్టు సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

## నేటి నుండి 28 వరకు బ్రహ్మోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాలసీతారామచంద్రస్వామి దేవస్థానంనందు ఈనెల 20నుండి 28 వరకు జరుగు వార్షిక అధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవాలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24 రాత్రి స్వామివారి కళ్యాణోత్సవం, 25న ఒంగోలుజాతి కోడెల బలప్రదర్శన, అన్నప్రసాద వితరణ, భజనలు, కోలాటాలు, సాంస్కృతిక, జానపద, భక్తి గీతాలు, గ్రూప్‌డ్యాన్స్, హాస్య నాటకాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న ఒంగోలుజాతి ఎద్దుల పందేలు, 27న సంగీతకచేరి,





స్వామివారి నగరప్రవేశము, 28న సంగీత విభావరి, సంకీర్తనలు, పవళింపుసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఆక్రమణలకు గురవుతున్న చెరువును పరిరక్షించాలని వినతి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం సోమవరం, బూర్గులతండా ఉమ్మడి గ్రామపంచాయితీ పరిధిలోని ఆక్రమణకు గురవుతున్న పెద్ద చెరువును పరిరక్షించాలని సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా ఆ గ్రామస్తులు వినతిపత్రాన్ని ఇచ్చారు. సర్వే.నెం.348లో ఈ చెరువుకు 82.20 ఎకరాల విస్తీర్ణం ఉండగా ఆక్రమణకు గురవుతుండగా 2011 సంవత్సరంలో అప్పటి సర్పంచ్, ఎంపిటిసి, రైతులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా అధికారులు హెచ్చరించారని అయితే నేడు అధికారులు చూసీచూడనట్లు





వ్యవహరిస్తుండటంతో కొంతమంది జెసిబిల సహాయంతో చెరువు భూమిని కబ్జా చేస్తూ ఆక్రమిస్తున్నారని, సోమప్ప దేవాలయం చెంతన ఉండే ఈ చెరువును పరిరక్షించాలని, అంతేగాకుండా పచ్చని పొలాలతో గిరిజనులు నివసించే ఈ ప్రాంతంలో కొంతమంది రైస్ మిల్లులు నిర్మించడానికిస్థల సేకరణకు సిద్ధమవుతున్నారని, ఈ గ్రామాలలో కలుషిత వాతావరణం ఏర్పడకుండా నివారించడానికి రైస్ మిల్లులకు అనుమతి ఇవ్వద్దని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాలోతు నాగు, మాలోతు మాంజా, రామా, గోవింద్, దాహుజా తదితరులున్నారు.

# సాగునీరు విడుదల చేయకపోతే అన్నదాతలకు ఆత్మహత్యలే శరణ్యం

## సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

సాగర్ ఎడమకాలువకు నీరు విడుదల చేయకపోతే ఆయకట్టులో యాసంగి పంట సాగుచేసిన అన్నదాతకి ఆత్మహత్యలే శరణ్యమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,తెలంగాణ వ్య.కా.సం.జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నేరేడుచర్లలో సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్పటికే 30శాతం బోర్లు ఎండిపోయాయని, ఇప్పటిదాకా చెరువుల్లో కొద్దో గొప్పో నీరు ఉండటం వల్ల బోర్లు పోశాయని, ఇప్పుడు ఆయకట్టులో ఉన్న చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయాయని అందువల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు పోయడం లేదని ముఖ్యంగా నిన్నటినుంచి బోర్లు పూర్తిగా వైఫల్యం చెంది రైతాంగాన్ని కలవరానికి గురి చేస్తున్నాయని, రైతాంగం ఒక్కొక్క రూ.30వేలకు పైగా పెట్టుబడి పెట్టి తీరా మరో 15 రోజుల్లో కోతలు మొదలుకానున్న సమయంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులకు కడగండ్లు మిగిల్చే ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్‌లో 510 ఫీట్ల మేర నీరు ఉన్నందున ఆయకట్టు ప్రాంతానికి



ఒక తడినీరు విడుదల చేసి ఈ ప్రాంతంలోని చెరువులను నింపితే మనుషులకు, పశువులకు త్రాగునీటితోపాటు సాగునీరు అందుబాటులోకి వస్తుందని, నేరేడుచర్ల మండలంలోని పలుగ్రామాలలో పశువులకు నీరు దొరకడం లేదని, 2000 సంవత్సరంలో వచ్చిన నీటి ఎద్దడి ప్రమాదం మళ్లీ కనపడుతుందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నేడు సోమప్పలో కొబ్బరికాయల సైకిల్ స్టాండ్‌కు వేలంపాట

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామపంచాయితీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు, సైకిల్‌స్టాండ్‌కు ఈనెల 20న మంగళవారం మధ్యాహ్నం 2గం.లకు ఆలయ ఆవరణలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయశాఖ మేనేజర్ కొంకపాక మృత్యుంజయశాస్త్రి, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలు సోమవారం తెలిపారు. ఈ బహిరంగ వేలంలో పాల్గొనేవారు కొబ్బరికాయల వేలంపాటకురూ.5 వేలు, సైకిల్ స్టాండ్‌కు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. సరైన పాట రాకపోతే వేలంపాట రద్దుపరచడంగానీ, వాయిదా వేయడంగానీ జరుగుతుందన్నారు. ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

# హుజూర్ నగర్ వార్త

## యువత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సాయి బాబా థియేటర్ రోడ్డులో నూతనంగా ప్రారంభించిన వర్షిణీ లేడీస్ ఫ్యాన్సీ ఎంపోరియంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరింత అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎండి.నిజాముద్దీన్, ఎంపిటిసి వల్లభనేని విజయ లక్ష్మి, ఇంజమూరి రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం కార్యాలయంలో మంగళవారం శరత్ లేజర్ కంటి ఆస్పత్రి, వరంగల్ వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చెన్నా సోమయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డిలు తెలిపారు. నియోజకవర్గంలోని మఠంపల్లి, మేళ్లచెరువు, హుజూర్‌నగర్ పట్టణం, మండలంలోని పేద ప్రజలు హెల్త్‌కార్డ్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులతో హాజరై ఈ కంటి వైద్యశిబిరాన్ని వినియోగించుకొని వైద్య సేవలు పొందాలని కోరారు. ఉద్యోగస్థులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఇహెచ్‌ఎస్ హెల్త్‌కార్డ్ ఉన్నవారికి ఉచిత కంటి పరీక్షలతోపాటు అవసరం ఉన్నవారికి కంటి శస్త్ర చికిత్సలు చేయబడతాయని తెలిపారు.

## శ్రీస్వయంభు శివపార్వతులకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

స్థానిక ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివపార్వతులకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

మఠంపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

మంగళవారం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ హరీష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవీడు సబ్‌స్టేషన్ మరమ్మతులు చేస్తున్నకారణంగా 3 గంటలపాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభం

*తిరుమలగిరి సాగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*

తిరుమలగిరి మండల కేంద్రంలోని గరికేనేటితండా, నాయకునితండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ కర్నాటి లింగారెడ్డిలు సోమవారం సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో మారుమూలతండాలన్నీ సస్యశ్యామలంగా, సుందరంగా చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్, ఉపాధ్యక్షులు లాలునాయక్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్, ఉపాధ్యక్షులు లాలునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల నాయకులు



నాగేందర్‌నాయక్, బిచ్యాలునాయక్, శంకర్‌నాయక్, జవహార్, హనుమునాయక్, కొండానాయక్, స్వామినాయక్, సీతారాంనాయక్, రంగారెడ్డి, జైలాల్, రవి, మండల నాయకులు నెమలి శ్రీధర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, శౌరినాయక్, నాగేశ్వర్‌రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు బాణావత్ బాలునాయక్, సపావట్ బాలునాయక్, రవినాయక్, ఏఈ సైదులు, సెక్రటరీ రాజు,

# 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి

## డీఈవో అశోక్

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

మార్చి నెలలో జరిగే రాష్ట్రవ్యాప్త 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్నల్ పరీక్షల మార్కుల నమోదు ప్రక్రియను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించి సబ్జెక్ట్‌లలో ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ మంచిమార్కులు సాధించేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, బడుగు వర్గాలకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి వారు ఉన్నత స్థానానికి ఎదిగేలా మోటివేట్ చేస్తూ మార్గదర్శకం చేయాలన్నారు. అనంతరం ఆయన



మండలంలోని బూరుగడ్డ పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడి సంఘటన విషయమై పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి ఏం జరిగింది అనే విషయం మీద సమాచారం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయవాణి, ఎం ఈవో సైదానాయక్, డిఈవో సిసి శ్రావణ్‌కుమార్, హెచ్ఎం కాంతయ్య, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# 28న హుజూర్‌నగర్ వైస్ చైర్మన్ ఎన్నిక

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ వైస్ చైర్మన్ ఎన్నిక ఈనెల 28న నిర్వహించేందుకు మున్సిపల్ రాష్ట్ర కమీషనర్ పార్థసారధి ఆదేశాలు జారీ చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుపై జనవరి 23న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టి తొలగించిన నేపథ్యం లోఖాళీగా ఉన్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీలో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికోసం తీవ్రంగా పోటీ ఉన్నట్లు ఆపార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీనుంచి అనేక మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరగామున్సిపాల్టీలో కాంగ్రెస్ పూర్తిస్థాయి మెజార్టీ లభించినట్లయింది. అందులో భాగంగా కొత్తగా పార్టీలో చేరిన కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న కౌన్సిలర్ల మధ్య వైస్ చైర్మన్ పదవికోసం నువ్వా నేనా అన్నట్లు పోటీ కొనసాగుతుంది. ఇప్పటికే పలువురు ఆ దిశగా ప్రయత్నాలుచేసి కౌన్సిలర్లను అవిశ్వాసంకు




ముందు విహార యాత్రకు తరలించి కొంత మొత్తం ప్రతి కౌన్సిలర్‌కు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. పదవి కోసం పోటీ పడుతున్న నేతలు ఒక్కొక్క కౌన్సిలర్‌కి రూ.లక్ష వరకు ఇచ్చి పదవి పొందేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో కౌన్సిలర్లందరు కూర్చుని చర్చించుకొని ఒక నాయకుడిని ఎన్నుకోవాలని సూచించినట్లు తెలిసింది. కానీ ఇక రెండు కౌన్సిలర్ల మధ్య ఐక్యతారాగంకనిపించడం లేదు. ప్రధానంగా ముగ్గురు ఈ పదవిని ఆశిస్తూ లాబీయింగ్ చేస్తున్నట్లు వినికిడి.

# ఘనంగా శివాజీ జయంతి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మాతరం యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద శివాజీ చిత్రపటానికి పలువురు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాతరం యూత్ అధ్యక్షులు జింకల భాస్కర్ మాట్లాడుతూ శివాజీ మొఘల్‌లు సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందు సామ్రాజ్యాన్ని గెలిపించిన మరాఠా వీరయోధుడని కొనియాడారు. శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో హిందు పరిరక్షణ సమితి అధ్యక్షులు పాల్వాయి రమేష్, బిఎస్పీపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాపోలు నవీన్,యారవ సురేష్, సాయి, శంకర్‌రెడ్డి, కొణతం నాగిరెడ్డి, వెన్నం సురేష్, చారగుండ్ల సైదులు, పార్థసబోయిన విజయ్, చిలకరాజు శ్రీను, కాల్వ సైదులు, కాలం నాగయ్య, అనిల్, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జన్మదినం సందర్భంగా బైక్‌ర్యాలీ

*గుండాల,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*



ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతిని పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ సేన గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని బండ కొత్తపెల్లి గ్రామం నుండి గుండాల మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు వివాకర్ రెడ్డి, గంగాపురం రమేష్, విజయ్ రెడ్డి, నవీన్, మధు, సాయి, ప్రసాద్, వెంకటస్వామి, రాజాచారి, శేఖర్, రాజు, బాలు, మహేష్, మణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త



# అధికారులను సన్మానించిన నాయకులు

*నూతనకల్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల అభివృద్ధి అధికారి సునీత, ఎస్ఐ జూకూరు సైదులులను ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, ఎర్రపహాడ్ ఎంపిటిసి గాదుదుల రజిత లింగరాజు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తొణకునూరి సైదులు గౌడ్‌లు సోమవారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ లావణ్య,గుండా శరత్ ,చంద్రారెడ్డి, పవన్, శ్రీధర్, లింగయ్య,లవన్, కార్తీక్, దిలీప్,సిద్దార్థ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌గా సంఘమిత్ర బాధ్యతల స్వీకరణ

*మోతె,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల నూతన తహసీల్దార్‌గా సంఘమిత్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు.దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో డిఏఓగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇక్కడ పని చేస్తున్న ప్రకాష్‌రావు జనగాంకు బదిలీపై వెళ్లారు.నూతన తహసీల్దార్ సంఘమిత్రకు కార్యాలయ సిబ్బంది ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేడారం పాఠశాలలో అల్పాహారం ప్రారంభం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతుల నిర్వహణలో అల్పాహారం అందించుట ఏర్పాటులో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడారం పాఠశాలలో దాత రాచకొండ శ్రీనివాసరావు సహకారంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ పేద విద్యార్థుల సహాయార్థం మూడు మండలాల్లోపాఠశాలల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని భావించి ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్న అదనపు తరగతులు సమయంలో అల్పాహారాన్ని క్లబ్ సభ్యులు, దాతల సహకారంతో అందించడం ఆనందంగా ఉందని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందని, విద్యార్థులు అల్పాహారం పంపిణీని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయుడు శోభన్, క్లబ్‌కార్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ఆర్.వెంకటరెడ్డి, ఆర్.సత్యనారాయణరెడ్డి, కవిత, వై.గురవయ్య, టిజె.చారి, భాస్కర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## గుడుగుంట్ల నర్సింహ మృతికి ఎమ్మెల్యే వీరేశం సంతాపం

కట్టంగూర్,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మండలంలోని ఈదులూరుకు చెందిన కాంగ్రెస్ నాయకులు గుడుగుంట్ల యాదగిరి తండ్రి నర్సింహ మృతి చెందగా సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా నర్సింహ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మాజీ సర్పంచి అయితగోని నారాయణ, మాజీ ఎంపిటిసి చింత వెంకట్‌నర్సు, గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ, మాజీ సర్పంచ్ బూరుగు శ్రీను, పులిగిల్ల అంజయ్య, దార బిక్షం, కొంపల్లి యాదయ్య. రెడ్డిపల్లి వీరస్వామి. పరమేష్, వెంకన్న, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రకృతి వనాన్ని కాపాడుకోవాలి : ఎంపిపి

కట్టంగూర్,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



వేసవికాలం వస్తున్నందున పకృతి వనాల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌తో కలిసి మండలకేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ పకృతి సంపద ఎంతో ముఖ్యమైన పర్యావరణ పరిరక్షణకై పకృతి వనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పకృతి సంపద ఎంత మెరుగైతే మానవ జీవనానికి ఎంతో ఉపయోగమని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మొక్కలను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ కడియం రాంమోహన్, పొడిచేటి నిర్మల, కాపుగంటి శ్రీను, కానుగు వెంకన్న, ఉపాధిహామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మండల కేంద్రంలో జరిగిన కదారి శ్రీనివాస్-రాధల కుమార్తె - కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో టిపిసిసి మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు దార బిక్షం, పులిగిల్ల అంజయ్య, మాజీ ఎంపిటిసి దార బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పల్లా

డిండి,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కామ్రేడ్ తిప్పర్తి శేఖర్‌రెడ్డి జీవితం స్ఫూర్తి దాయకమని, ఆయన స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి నాయకత్వం పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు.ఆదివారం రాత్రి సిపిఐ సీనియర్ నాయకులు తిప్పర్తి శేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శేఖర్‌రెడ్డి స్మారక స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కార్యకర్తల డప్పు చెప్పుల నడుమ ర్యాలీగా వెళ్లి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ 38 సంవత్సరాల క్రితం ఖానాపూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘ భవననిర్మాణ సందర్భంగా ప్రమాదావశత్తు మరణించారని ఆయన మరణం తీరని లోటన్నారు. ఖానాపూర్ గ్రామ మొదటి సర్పంచ్‌గా,డిండి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతు సంఘము కార్యదర్శిగా,డిండి మండలం ఏర్పడిన తరువాత సిపిఐ మొదటి కార్యదర్శిగా వివిధ హోదాలలో పనిచేసారన్నారు. పార్టీ అన్ని బాధ్యతల్లో పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేసేవారన్నారు. శ్రీశైలం సొరంగం ద్వారా దేవరకొండ ప్రాంతానికి సాగునీరు అందించాలని 40సంవత్సరాలక్రితమే ప్రభుత్వ దృష్టికి తేవడానికి 12 వందల ఎడ్ల బండ్లతో దేవరకొండలో



ప్రదర్శన నిర్వహించినారన్నారు.దేవరకొండ తాలూకాలో ప్రజా సమస్యలపై నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో నాయకత్వం వహించిన విప్లవ నాయకుడు కామ్రేడ్ తిప్పర్తి శేఖర్‌రెడ్డి అని కొనియాడారు.శేఖర్ రెడ్డి సేవలు, వారి యొక్క పోరాటలను నేటి తరం స్ఫూర్తి గా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,మండల కార్యదర్శి కనకాచారి,సహాయకార్యదర్శులు శైలేష్, తిప్పర్తి విజేందర్‌రెడ్డి,లచ్చయ్య, నారయ్య,శాఖ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ

వలిగొండ,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:



స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులుగా, అధికారుల అవతారమెత్తి విధులు నిర్వహించడం జరిగింది. సోమవారం మండలంలో వర్కట్‌పల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హౌస్ హమ్మద్ మాట్లాడుతూ.. స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని, విద్యార్థులు భవిషత్‌లో ఏ రంగాన్ని ఎన్నుకోవాలో గ్రహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాసులు, స్వప్న, కిష్టయ్య, గీతారెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:



గ్రంధాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలో ఉండాలని జిల్లా గ్రంధాలయ అధికారి సుధీర్ అన్నారు. సోమవారం వలిగొండ శాఖ గ్రంధాలయాన్ని సందర్శించి పరిసరాలను, గ్రంధాలయాన్ని పరిశీలించి మాట్లాడుతూ.. గ్రంధాలయాల అవశ్యకతపై నిరుద్యోగులకు, విద్యార్థులకు, పాఠకులకు వివరించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఇన్చార్జి పిట్టల ఆంజనేయులు, పచ్చి వెంకటరమణ, జిల్లా గ్రంధా లయ సంస్థ లైబ్రేరియన్ రుకోదర్, రఘువేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణం 25వ వార్డుకు చెందిన కొక్కుల బాలకృష్ణ (రాజు) ఆధ్వర్యంలో సుమారు 150 మంది సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిటిసి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో సోమవారం ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో సిడిపి నిధుల నుంచి గ్రామంలోని ఎల్ల రవీందర్ ఇంటి నుంచి మెయిన రోడ్డు వరకు నిధులను మంజూరు చేయగా, కొబ్బరి కాయ కొటి సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, వార్డు సభ్యులు లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్, నాంపాని సదయ్య, మూగ రవి, బైరీ రాజు, మండల రవీందర్, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శంకర్, దొడ్డ మల్లయ్య తదితరులున్నారు.



## విద్యార్థులకు బహుమతుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి స్థానంలో జి.త్రినేత్ర 9వ తరగతి జడ్పిహెచ్‌ఎస్ పోతారం, ద్వితీయ స్థానం పి.హర్షిని కెజిబివి ముత్తారంలు పొందారు. గెలుపొందిన విద్యార్థినీలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ ఓదెలు, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయులు బద్రి, దేవేందర్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాధిక, సత్యనారాయణ తదితరులున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

ఆర్య క్షత్రియుల ఆరాధ్యుడైన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో సోమవారం ఆర్య క్షత్రియులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి జడ్పిటిసి నాగం కుమార్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చేసిన పోరాట స్ఫూర్తితోనే ఆర్య క్షత్రియులు అన్ని రంగాల్లో అభివృద్ధిచెందారని అన్నారు. మహారాష్ట్ర ప్రాంతంలో అన్ని గ్రామాల్లో ఛత్రపతి శివాజీ విగ్రహాలు నెలకొల్పుకున్నారని, అదే స్ఫూర్తితో ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. ఛత్రపతి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాగే మండలంలో ఎన్గల్, కిష్టంపేట గ్రామాల్లో కూడా ఛత్రపతి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ మాజీ ఉప సర్పంచ్ గంట మల్లేశం, ఆర్య క్షత్రియ సభ్యులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర...





### పంచాక్షరీ నామంతో మార్మోగుతున్న చెర్వుగట్టు

### భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న క్షేత్రం

### శాస్త్రోక్తంగా స్వామి వారి అగ్నిగుండాలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గట్టు ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో, పంచాక్షరీ నామస్మరణతో మార్మోగుతోంది. బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం తెల్లవారుఝామున స్వామి వారి అగ్నిగుండాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో చలిని లెక్క చేయక అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నిప్పులపై నడిచి తమ మొక్కులు తీర్చుకున్నారు.చెర్వుగట్టు గట్టుపై స్వామి వారి అగ్నిగుండాలలో నడవటం సమస్త పాప క్షయకరమని ఇక్కడి భక్తుల నమ్మిక.శైవాగమన శాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ శాంతి హోమములు నిర్వహించిన అనంతరం అగ్నిగుండాల ఏర్పాటు చేశారు. అధికారులు మరియు పోలీసు సిబ్బంది ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. అనాదిగా స్వామి వారి అగ్నిగుండాలలో నడవటం వలన ప్రజలు తాము చేసుకున్న పాపాల ప్రక్షాళణ అయి సమస్త రోగ బాధలు, గాలి వంటివి శరీరాన్ని విడిచి పోతాయని భక్తుల ప్రగాఢ నమ్మిక.నిప్పులు ఏర్పాటు చేశాక మొదటగా అర్చకులు ఆలయ ప్రాంగణంలో మేళ తాళాలతో స్వామి వారిని పర్వత వాహనంపై ఊరేగింపు నిర్వహించిన అనంతరం నిప్పులపై నడవగా వారి వెంట శివనామ స్మరణ చేస్తూ, వివిధ విన్యాసాలు చేస్తూ శివసత్తులు, శివభక్తులు,ఆలయ అధికారులు, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు, పోలీసు సిబ్బంది నిప్పులపై నడిచారు.అనంతరం భక్తులను నిప్పులపై నడిచేందుకు అనుమతించారు.కార్యక్రమం ఆసాంతం ఎటువంటి అపశ్రుతి జరగకుండా పోలీసు సిబ్బంది, ఫైర్ డిపార్ట్‌మెంటు బందోబస్తు ఏర్పాటు చేశారు.పూజా కార్యక్రమాలలో ఆర్‌డిఓ రవి, డీఎస్పీ , ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్,చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కె.మహేంద్రకుమార్ ( అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ), ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరెడ్డి, స్థానికనాయకులు, అధికారులు, అర్చక బృందం, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

### ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారు ఝామున స్వామి వారి అగ్నిగుండాలు, గణపతి పూజ, కుంకుమార్చన, శ్రీ ఎల్లమ్మ బోనాలు, త్రిచవిధానేన సౌరపారాయణం, దీక్షాహోమము, బలిహరణ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు,బిల్వార్చన, నీరాజన మంత్రపుష్పాము, తర్ధప్రసాద వినియోగము, సాయంత్రం ఉపనిష్షత్పారాయణ, దక్షామోమములు, మన్యుసూక్త హోమములు, బలిహరణ, నరాజన మంత్రపుష్పము, తీర్ధ ప్రసాద వినియోగములు నిర్వహించారు.

### ఉత్సవాలలో నేడు.....

సోమవారం రాత్రి తెల్లవారితే మంగళవారం తెల్లవారుజామున దోపోత్సవము – అశ్వవాహన సేవ (అర్చకులు డా॥.పి.రామలింగేశ్వర శర్మ చే మృగయావినోదము ప్రవచనము) నిర్వహించబడును.









# ఫణిగిరి గట్టు దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

### - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక ఫణిగిరి గట్టుపై వేంచేసియున్న శ్రీసీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సోమవారం హైద్రాబా ద్‌లో ఫణిగిరి గట్టు దేవాలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మంగళవారం నుంచి జరగబోయే ఫణిగిరి గట్టు శ్రీసీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్సవాలలో తప ్రక పాల్గొ ంటానన్నారు. అలాగే ఫణిగిరి గట్టు దేవాలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందించి అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం గట్టుపైకి వెళ్లేందుకు రహదారిని సిసి రోడ్డుగా నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో పట్టణ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ పాల్గొన్నారు.

# క్రీడలు సమైక్యతకు చిహ్నాలు : ఎస్‌పి రాహుల్‌హెగ్డే



**గరిడేపల్లి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

జాతీయ సమైక్యతకు క్రీడలు దోహదపడుతాయని సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాహుల్‌హెగ్డె అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో అరవింద ధ్యానమందిరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ కబడ్డీ పోటీలను సోమవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక మారుమూల గ్రామంలో జాతీయస్థాయి మహిళా కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న మాజి సర్పంచు సుందరి నాగేశ్వరరావును అభినందించారు. ఈపోటీలలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంపికచేసిన కబడ్డీ టీంలు పాల్గొనటం అభినందనీయమన్నారు. క్రీడల నిర్వహించేవారిని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని గ్రామాల్లో క్రీడలపై ఆసక్తి పెరిగేవిధంగా ఆటల పోటీలు నిర్వహించాలని కోరారు. ప్రతి విద్యార్థి ఆటలకోసం కొంత సమయాన్ని కెటాయించాలన్నారు. గ్రామాల్లో అనేకమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులుంటారని అటువంటి వారి ప్రతిభను గుర్తించేందుకు ఇటువంటి ఆటలపోటీలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈజాతీయ మహిళా కబడ్డీ పోటీలలో హర్యాన గురుకుల, హర్యాన పానిపట్టు,గుజరాత్,మహారాష్ట్ర,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఆర్‌ఎస్ స్పోర్ట్స్ తెలంగాణ నుంచి పోటీలలో పాల్గొంటునట్లు నిర్వాహకులు సుందరి నాగేశ్వరరావు,భూలోకరావు తెలిపారు. మొదట ఎస్‌పి రాహుల్‌హెగ్గె జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి మేకల స్రవంతి శోభన్‌బాబు, హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి ఎస్‌ఐ ఈట సైదులు పోలీసుసిబ్బంది, గ్రామపెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** నల్లగొండ మండలంలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదిన ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని రోడ్డు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ యువతకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన టాస్క్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను సోమవారం బంజార హిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ ప్రతీ యువతీ, యువకులు ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం ప్రతి రోజు వివిధ సంస్థలతో సమావేశాలు నిర్వహించి నిజమైన సంస్థల్ని గుర్తిస్తున్నామని వాటిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను గుర్తించి జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే నల్లగొండ స్కిల్ సెంటర్ ద్వారా ఒక్కో సెషన్‌లో పదివేల మందికి ట్రైనింగ్ ఇచ్చే ఉద్యోగ కల్పన చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సిఎఫ్ఎమ్‌సి సీఈఓ సత్యనారాయణ, ప్లేస్‌మెంట్ డైరక్టర్ ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.